జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | శనివారం 31 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 8 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పేదల అభ్యున్నతికే
# పీ4



- పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు
- గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం



**అమరావతి**

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో - మిగతా 3లో



## అణ్వస్త్ర నిల్వల్లో భారత్ ముందంజ

- మారుతున్న భద్రతా సమీకరణాలు..
- అణ్వస్త్రాల సంఖ్యలో పాకిస్థాన్‌ను అధిగమించిన భారత్
- భారత్ వద్ద 180, పాకిస్థాన్ వద్ద 170 అణు వార్‌హెడ్‌లు ఉన్నట్లు అంచనా
- అమెరికా, రష్యా మధ్య కీలక అణు ఒప్పందం వచ్చే వారం ముగింపు
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అణ్వస్త్ర పోటీపై అంతర్జాతీయ ఆందోళన
- రష్యా, చైనా, యూకే కూడా తమ అణ్వస్త్ర నిల్వలను పెంచుకుంటున్న వైనం

## ఫిబ్రవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...
# 14న బడ్జెట్!

- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల
- అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి అచ్చెన్నాయుడు
- దాదాపు నాలుగు వారాల పాటు కొనసాగనున్న సమావేశాలు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. 16వ శాసనసభ ఐదో సమావేశాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాలపై నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 10 గంటలకు అమరావతిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ హాలులో ఉభయ సభలను (శాసనసభ, శాసనమండలి) ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడంతో ఈ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం, సభలో ఆయనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి - మిగతా 3లో



## నిజాం ఆభరణాలు ఆర్‌బీఐ వద్ద అత్యంత భద్రంగా ఉన్నాయి

- నిజాం నగల తరలింపుపై కేంద్రం కీలక ప్రకటన
- ఈ విషయాన్ని రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్
- నగలను హైదరాబాద్ తరలించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం
- నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని గుర్తిస్తున్నామని వెల్లడి
- 1995 నుంచి ఆర్‌బీఐ ఆధీనంలో 173 అపురూప ఆభరణాలు


## బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

- కువైట్-ఢిల్లీ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు
- అహ్మదాబాద్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయిన విమానం
- టిష్యూ పేపర్‌పై చేతిరాతతో ఉన్న బెదిరింపు సందేశం గుర్తింపు
- ప్రయాణికులంతా సురక్షితం, తనిఖీల్లో ఏమీ లభించలేదు
- ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు, విమాన ప్రయాణంపై అనిశ్చితి




## పిల్లలకు సోషల్ మీడియా కట్టడి ఆలోచనలో కర్ణాటక సర్కారు

- పిల్లలకు సోషల్ మీడియా యాక్సెస్‌ను నియంత్రించే అంశంపై కర్ణాటక ప్రభుత్వం చర్చ
- ఈ విషయాన్ని అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి ప్రియాంక్ ఖర్గే
- మైనర్లపై సోషల్ మీడియా దుష్ప్రభావంపై బీజేపీ ఎమ్మెల్యే ఆందోళన
- ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాల తరహాలో చర్యలు తీసుకునే యోచన





## హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు

- వైసీపీ మహాపాపం చేసింది
- హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకే ఈ కుట్ర అని సంచలన ఆరోపణ
- వైసీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని వెల్లడి
- రూ.250 కోట్ల అవినీతి జరిగిందని, నెయ్యిలో జంతు కొవ్వు కూడా ఉందని వ్యాఖ్య
- జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్

**తిరుమల**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ప్రాణాంతక రసాయనాలు కలిపారని, హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకు గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే ఈ కుట్రకు పాల్పడిందని టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బీఆర్ నాయుడు) సంచలన ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దాఖలు చేసిన ఫైనల్ చార్జ్‌షీట్‌తో ఈ బండారం బట్టబయలైందని, ఇది స్లో పాయిజన్ ఇచ్చి హిందువులను హతమార్చే ప్రయత్నమేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేసి మహాపాపానికి ఒడిగట్టిన వైఎస్ జగన్, వైసీపీ నేతలు హిందూ - మిగతా 3లో



## 'ఈయూతో ట్రేడ్ డీల్‌ను కాంగ్రెస్ ఓర్వలేకపోతోంది'

- జైరాం రమేశ్‌కు పీయూశ్ గోయల్ స్ట్రాంగ్ కౌంటర్
- కాంగ్రెస్ వైఖరిపై కేంద్రమంత్రి విమర్శలు
- రాహుల్ గాంధీ, జైరాం రమేశ్ లాంటి నేతలు భారత్‌లో ఉండటం ఆందోళనకరమన్న పీయూశ్ గోయల్
- చైనాతో ఎఫ్‌టీఏ భారత ప్రయోజనాలకు వ్యతిరేకం
- దేశీయ కార్ల మార్కెట్‌ను కాపాడుకుంటాం

## పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే
# కఠిన చర్యలు



- నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు
- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసిందని విమర్శలు
- వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ

**అమరావతి**

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది - మిగతా 3లో

# పేదల అభ్యున్నతికే పీ4

-మొదటిపేజీ తరువాయి

ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.



**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

**దాతృత్వానికి నిలువుటద్దం**

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని-వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# పార్టీకి భారంగా మారుతున్న వ్యక్తిగత తప్పులు

**కడప :** ప్రజా జీవితంలో ఉన్నవారు ప్రతి అడుగూ ఎంతో జాగ్రత్తగా వేయాల్సిన అవసరం ఉంటుంది. వారి వ్యక్తిగత ప్రవర్తన కూడా ప్రజల పరిశీలనలోనే ఉంటుందన్న సత్యాన్ని గుర్తించాలి. ఒక చిన్న తప్పు కూడా పెద్ద దుమారంగా మారే ప్రమాదం ఉంటుంది. ఈ వాస్తవాన్ని విస్మరిస్తే రాజకీయ జీవితం ఒక్కసారిగా కుదేలయ్యే పరిస్థితులు ఎదురవుతాయి. ప్రస్తుతం జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం ఇదే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది.సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదగడం చిన్న విషయం కాదు. అలాంటి ఎదుగుదలతో పాటు హుందాతనం, బాధ్యత కూడా పెరగాలి. కానీ ఆ స్థాయికి తగిన ప్రవర్తన లేకపోతే అవకాశాలే శాపంగా మారుతాయి. అరవ శ్రీధర్ విషయంలో రాజకీయంగా వచ్చిన అవకాశాన్ని ఆయన సరిగా వినియోగించుకోలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయన చర్యల వల్ల ఆయనకు అవకాశం ఇచ్చిన పార్టీ కూడా ఇప్పుడు వివాదంలో చిక్కుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఆయనపై వచ్చిన వేధింపుల ఆరోపణలు, వాటికి సంబంధించిన వీడియోలు రాజకీయ వర్గాల్లోనే కాదు, సామాన్య ప్రజల్లోనూ చర్చకు దారితీశాయి. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి మరింత సంయమనం పాటించాల్సి ఉంటుందన్న విషయం ఇలాంటి ఘటనలతో మరోసారి గుర్తుకు వస్తోంది. సమాజం మొత్తం తన వైపే చూస్తుందన్న భావన ఉంటేనే వ్యక్తి తన ప్రవర్తనను అదుపులో ఉంచుకుంటాడు.ఇలాంటి ఘటనలు కేవలం వ్యక్తిగత స్థాయిలోనే కాదు, రాజకీయ పార్టీల ప్రతిష్ఠను కూడా ప్రభావితం చేస్తాయి. జనసేన విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, నైతికత గురించి ఎప్పటికప్పుడు మాట్లాడుతుంటారు. అలాంటి పార్టీకి చెందిన ఎమ్మెల్యేపై ఇలాంటి ఆరోపణలు రావడం పార్టీకి ఇబ్బందికరమే. ఇదే సమయంలో ప్రతిపక్షాలు దీనిని రాజకీయంగా ఉపయోగించుకోవడం సహజమే.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనూ గతంలో పలువురు నేతలపై ఆరోపణలు వచ్చాయి. అయితే వాటిపై పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పెద్దగా స్పందించలేదన్న విమర్శలు ఉన్నాయి. అప్పట్లో పట్టించుకోని అంశాలే ఆ పార్టీకి నష్టం చేశాయన్న అభిప్రాయం కూడా ఉంది. ఇప్పుడు అదే విషయాలను ప్రస్తావిస్తూ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం రాజకీయాల్లో సాధారణమే అయినా, ప్రజలు అన్నింటినీ గమనిస్తూనే ఉంటారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ, జనసేన వంటి పార్టీలు నైతికత గురించి ఎక్కువగా మాట్లాడుతున్నాయి. అందుకే చిన్న తప్పు జరిగినా పెద్ద ప్రభావం పడుతోంది. అధికారంలో ఉన్నవారికి ప్రతి చర్య భూతద్దంలో కనిపిస్తుంది. అందువల్ల నాయకులు అడుగు తీసే ముందు అడుగు అత్యంత ఆలోచనతో వేయాల్సి ఉంటుంది. ఆరోపణలు వచ్చిన వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఆలస్యం చేస్తే పార్టీ క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అరవ శ్రీధర్ విషయంలో జనసేన నాయకత్వం అంతర్గత కమిటీ వేయడం, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచడం సరైన దిశలో వేస్తున్న అడుగుగా భావిస్తున్నారు. అయితే ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నేటి డిజిటల్ యుగంలో ఏ తప్పూ దాగదు అన్న నిజాన్ని రాజకీయ పార్టీలన్నీ గుర్తిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులను నివారించవచ్చు. ఈ నేపథ్యంలో అరవ శ్రీధర్ రాజకీయ భవిష్యత్తు ఏ మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠత సర్వత్రా చర్చనీయాంసంగా మారింది.



# ఫిబ్రవరిలో గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన

**విశాఖపట్టణం :** విశాఖలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు శంకుస్థాపనకు ముహూర్తం ఫిక్స్ అయింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్ధమయింది. భీమిలి నియోజక వర్గం పరిధిలోని ఆనందపురం మండలం తర్లు వాడలో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసి త్వరలో గూగుల్ సంస్థకు అప్పగించనున్నారు. దాదాపు రైతుల భూములకు పరిహారం చెల్లింపులు పూర్తయ్యాయి. సింహాచలం భూముల కేటాయింపునకు సంబంధించిన ఫైలు రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. బెంగళూరుకు చెందిన ఆర్ఎం జెడ్ కార్పొరేషన్ విశాఖలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో ఇదివరకే ఒప్పందం చేసుకుంది. అయితే తాజాగా ఆ సంస్థ శంకుస్థాపనకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఫిబ్రవరిలోనే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన ఉంటుందని విశాఖ జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించారు. ఈ మేరకు సంబంధిత సంస్థ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు..ఆసియాలోని అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. కొద్ది నెలల కిందట ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. అప్పటినుంచి రంగంలోకి దిగింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా భూముల సేకరణకు సంబంధించి వేగవంతం చేసింది. ఆనందపురం మండలం తర్లువాడ పరిసరాల్లో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసింది. త్వరలో ఏపీఐఐసీ ద్వారా గూగుల్ కు ఆ భూములను అప్పగించనుంది. 51 మంది రైతుల నుంచి సేకరించిన భూములకు గాను 49 మంది రైతుల ఖాతాల్లో పరిహారానికి గాను డబ్బులు జమ చేశారు. మిగతా ఇద్దరు రైతులకు కూడా జమ చేస్తామని విశాఖ జిల్లా కలెక్టర్ తెలిపారు.అయితే ఈ గూగుల్ డేటా సెంటర్కు నీరు చాలా అవసరం. జీవీఎంసీద్వారా నీటిని అందించే పనులపై అధికారులు దృష్టి సారించారు. మరోవైపు సింహాచలం భూముల కేటాయింపులకు సంబంధించి ఫైల్స్ ను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ ప్రక్రియ పూర్తయితే డేటా సెంటర్ ఏర్పాటుకు కీలక అడుగు పడినట్టే. మరోవైపు ఫిబ్రవరిలోనే డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఐటీ సంస్థలు పెద్ద ఎత్తున విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఇటీవల దావోస్ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఖీఓజి సంస్థతో ఒప్పందాలు చేసుకున్న సంగతి తెలిసిందే. దాదాపు లక్ష కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టనుంది సదరు సంస్థ. ఈ నేపథ్యంలో ఖీఓజి ప్రతినిధులు విశాఖ తో పాటు విజయనగరంలో పర్యటించారు. ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను పరిశీలించారు.

## పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యు ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

## 14న బడ్జెట్!

-మొదటిపేజీ తరువాయి

12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు. ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు నాలుగు వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం పొందడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం.

## హిందువుల ప్రాణాలు తీసేందుకే

## లడ్డూల్లో విష రసాయనాలు..

-మొదటిపేజీ తరువాయి


సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ నివేదికలో తమకు క్లీన్‌చిట్ వచ్చిందని వైసీపీ నేతలు సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. వాస్తవానికి, 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీకి సరఫరా అయిన సుమారు 60 లక్షల కిలోల నెయ్యి కల్తీ అని సిట్ చార్జ్‌షీట్‌లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఈ రూ.250 కోట్ల విలువైన కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని, కోట్ల మంది హిందువుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన బోలే బాబా ఆర్గానిక్ డెయిరీ అనే సంస్థకు కనీస పాల సేకరణ సామర్థ్యం లేకపోయినా, కేవలం ఒకరిద్దరికి లబ్ధి చేకూర్చేందుకే నిబంధనలు మార్చి కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. "చుక్క పాలు లేకుండా లక్షల కిలోల నెయ్యి ఎలా వస్తుంది? పామాయిల్, ప్రాణాంతక రసాయనాలు, జంతు కొవ్వు (టాలో) కలిపి సింథటిక్ నెయ్యి తయారు చేసి శ్రీవారి ప్రసాదంలో వాడారు. ఎన్‌డీడీబీ (చీణణదీ) నివేదికతో పాటు సిట్ రిపోర్ట్‌లోనూ నెయ్యిలో జంతు కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా ఉంది. ఇది హిందువులపై జరిగిన దాడి కాదా?" అని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని, అన్యమతస్థులు తిరుమల ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నించగా, గత పాలకులు వారికి సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు తమ బ్యాంకు ఖాతాల వివరాలు సీబీఐకి ఇవ్వడానికి నిరాకరించారని, కానీ ఆయన పీఏ చిన్నప్ప ఖాతాలోకి కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని నిలదీశారు. గత పాలకుల ఒత్తిళ్లకు సంబంధించిన ఈ-మెయిళ్లు కూడా సిట్ వద్ద ఆధారాలుగా ఉన్నాయని చెప్పారు. తిరుమలలో జరిగిన ఈ అపచారానికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని, తప్పులు చేసి ఇప్పుడు యాగాలు చేస్తే పాపాలు పోవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యిలోని రసాయనాలపై పూర్తి నిజాలు తేలేందుకు మైక్రో డీఎన్ఏ టెస్ట్ చేయించాలని సిట్‌ను, న్యాయస్థానాన్ని కోరతామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ మహా కుంభకోణం వెలుగులోకి వచ్చిందని, టీటీడీ పవిత్రతను కాపాడే విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

## మూడేళ్ల ముందు

## నుంచే అభ్యర్థులు


**కడప :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ముందుగా కడప జిల్లాలో పట్టు మళ్లీ పెంచుకునే ప్రయత్నంలో పడ్డారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో కేవలం మూడు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. మొత్తం పది నియోజకవర్గాలుండగా అందులో మూడింటిలోనే విజయం సాధించడం జగన్ పై ఉన్న వ్యతిరేకతకు కారణమయింది. అయితే కడప జిల్లాలో ఓటమికి అనేక కారణాలున్నాయి. వాటిని ఒక్కొక్కటిగా తొలగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మైదుకూరు నియోజకవర్గంలో ఈసారి కొత్త ట్రెండ్ కు తెరలేపుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం అంటే తొలి నుంచి కాంగ్రెస్ తర్వాత వైసీపీకి బలం ఉన్న ప్రాంతం. అక్కడ ఓటు బ్యాంకు ఎక్కువగా యాంటీ టీడీపీ ఉన్నట్లు అనేక ఫలితాలు వెల్లడించాయి.అయితే 2024 ఎన్నికల ఫలితాలు మాత్రం వైసీపీని దెబ్బతీశాయి. ఇందులో మరొక కోణం కూడా ఉంది. అదే సామాజికవర్గం కోణం. మైదుకూరు నియోజకవర్గంలో మొదటి నుంచి రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికవుతూ వస్తున్నారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం తొలిసారి యాదవ సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేత పుట్టాసుధాకర్ యాదవ్ కు మైదుకూరు ప్రజలు అండగా నిలిచారు. 1955లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ పదిహేను సార్లు ఎన్నికలు జరిగితే పద్నాలుగు సార్లు రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికయ్యారు. అయితే మొన్నటి ఎన్నికల్లో రెడ్డి యేతర సామాజికవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయి రికార్డు బ్రేక్ చేశారు. బీసీల్లోనూ యాదవులు ఎక్కువగా ఉండటంతో అక్కడ గెలుపు సాధ్యమయిందిదీంతో వచ్చే ఎన్నికల్లోనూ జగన్ యాదవ సామాజికవర్గానికి చెందిన నేతకే టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. కడప పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్క బీసీకి కూడా టిక్కెట్ ఇవ్వకపోడం ఓటమికి కారణంగా జగన్ గుర్తించారు. కడప పట్టణ నియోజకవర్గం మాత్రం ముస్లిం మైనారిటీలకు ఇస్తూ వస్తున్నారు. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో రెడ్డి సామాజికవర్గానికే కేటాయిస్తూ వస్తున్నారు. దీంతో ఈ సారి ఆ విధానాన్ని మార్చి మైదుకూరులో బీసీని పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో జగన్ ఉన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న రమేష్ యాదవ్ ను ఈసారి మైదుకూరు నుంచి పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారని తెలిసింది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా అదే నియోజకవర్గం పరిధిలో ఉండటంతో ఈ సారి ముందుగానే అక్కడ అభ్యర్థిని జగన్ ఫిక్స్ చేశారని, రమేష్ యాదవ్ కు కూడా చెప్పడంతో ఆయన మైదుకూరు నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారట.

## మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా నివాళి



**ఆళ్లగడ్డ జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీజీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా అప్నస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా, కోశాధికారి వై ఎన్ చంద్రశేఖర్, ప్రజ్ఞ కళాశాల ప్రిన్సిపాల్ బి నాగ మహేష్ ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయులు నాగేంద్ర, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద ఓబులేసు తో కలిసి ఆళ్లగడ్డ టౌన్ లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆర్ ఎం బి బంగ్లా వద్ద మహాత్మా గాంధీజీ గారి విగ్రహానికి పూలమాల అర్పించి జాతిపిత మహాత్మా గాంధీ అమర్ రహే, భారత్ మాతాకీ జై, వందేమాతరం, జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అప్నస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలే తన ఆయుధంగా చెప్పి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి భారతమాత విముక్తికి ప్రజలలో స్వాతంత్ర్య ప్రేరణ కలిగించి సహాయ నిరాకరణ ఉద్యమం శాసనోల్లంఘన ఉద్యమం సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం దండి సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం మొదలగు ఉద్యమాలతో పోరాటంతో స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న సిద్ధించింది ఆయన చేసిన కర్తవ్య బోధన పాటించి విలువలు అనుసరించిన జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం అహింస ఒక సైద్ధాంతిక నైరాశ్యంగా కాకుండా ఆచరణీయ రాజకీయ సాధనంగా చెప్పిన భావ సాహసి, దార్శనికుడు గాంధీజీ గారు స్వాతంత్ర్య పోరాటమే కేవలం కాకుండా గాంధీజీ గారు మహిళల హక్కులకు హక్కులకు, కుల వివక్ష రూపుమాపటం మత విద్వేషాలకు లేకుండా నిలపడం మొదలగు సామాజిక సేవలకు నిదర్శనం 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా హౌస్ వద్ద నాదూరం గాడ్సే అందరూ చూస్తుండగానే తుపాకితో కాల్పులు జరపడం హే రామ్ అంటూ గాంధీజీ ప్రాణాలు వదలడం జరిగింది అని తెలియజేయడం జరిగింది.

## శిరివెళ్ళ మండలంలో బండ్ల గణేష్‌కు ఘన స్వాగతం



**శిరివెళ్ళ జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండలంలోకి ప్రవేశించిన బండ్ల గణేష్‌కు సిరివెళ్ల మండలం జనసేన పార్టీ కన్వీనర్ పసుల నరేంద్ర ఆధ్వర్యంలో జనసేన సైనికులు ఘన స్వాగతం పలికారులి. ఈ సందర్భంగా బండ్ల గణేష్‌ను శాలువాలతో సన్మానించారు.కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే తిరుపతి వెంకన్నను దర్శించుకుంటానని ముక్కుకున్న బండ్ల గణేష్, ఆ సంకల్పం నెరవేర్చుకునే క్రమంలో కాలి నడకన తిరుపతికి ప్రయాణం చేస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలను కలుస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడం జరిగింది.

## మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమం అన్నవరంలో



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి విలేకర్ బిఎస్సి ప్రసాద్ :** మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఈరోజు అన్నవరం చిన్న రావిచెట్టు సెంటర్ వద్ద ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ లీగల్ అడ్వైజర్ బత్తుల రవికుమార్ ఆధ్వర్యంలో ఈ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలన నుండి భారతీయులకు స్వతంత్రముగా జీవించే హక్కును కల్పించాలని బానిస బతుకుల నుండి మనకు మన దేశానికి స్వాతంత్రం కల్పించారని ఈ రోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ అంతా కూడా ఆనాడు తెల్ల దొరలను తరిమి కొట్టడం ద్వారా లభించినదే కాబట్టి అలాంటి మహనీయుడిని మనం ఈరోజు గుర్తు చేసుకోవడం ఎంతో శోచనీయమని అదే స్ఫూర్తితో మనమందరం కూడా సమాజం పట్ల సమాజంలో జరిగే అన్యాయం పట్ల బాధ్యతతో ఎంతైనా వ్యవహరించవలసిన అవసరం ఉందని దానికి హ్యూమన్ రైట్స్ ఎప్పుడు సహకారిగా ఉంటుందని ఆయన చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండపల్లి అప్పారావు,' బొబ్బరాడ సత్యవర ప్రసాద్ లీసోము గౌరీ శంకర్ లీ సోముసురేష్ - మురమళ్ళ సత్యనారాయణర - కేదర శెట్టి చిట్టిబాబు గింజల అప్పారావు-కొండిసతీష్ సెల్ పాయింట్ వీరబాబు - వెలిశెట్టిదుర్గాప్రసాద్ కామరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ గ్రంథాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కలిసిన :అబ్దుల్ సత్తార్




**గోపవరం జనవరి 30 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ టౌన్ లో ప్రభుత్వ గ్రంథాలయానికి సొంత భవనము ఏర్పాటు చేయాలని. కడప లో జిల్లా గ్రంధాలయ నందు చైర్మన్ దాసరి భాను ప్రకాష్ గారిని కలిసి. లక్ష మంది జనాభా ఉన్న బద్వేల్ పట్టణంలో దాదాపు 50 సంవత్సరములుగా ప్రభుత్వ గ్రంథాలయము బాడుగ ఇండ్లకే పరిమితమైందని ఇప్పటికైనాను స్పందించి బద్వేల్ పట్టణ ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ గ్రంథాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయాలని అబ్దుల్ సత్తార్ కోరారు..ఈ విషయంపై స్పందించిన గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ మాట్లాడుతూ తప్పకుండా ఏర్పాటు చేస్తామని అందుకు కావాల్సిన స్థలము ఏర్పాటు చేయవలసిందిగా బద్వేల్ శాసనసభ సమన్వయకర్త అయినటువంటి గౌరవనీయులురితీష్ రెడ్డి గారితో ఫోన్లో మాట్లాడారు.. అందుకు రితేష్ రెడ్డి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ మాటకు బదులుగా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ త్వరలో బద్వేల్ లో పర్యటించి ప్రభుత్వ గ్రంథాలయమునకు అనుకూలమైన స్థల సేకరణ చేసి త్వరలో బద్వేల్ గ్రంథాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయనునట్టు హామీ ఇచ్చారు.

## అగస్త్తీశ్వరునికి ప్రాతఃకాల పూజలు



**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం 6 గంటలకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత మృత్యుంజయ మహా హోమములు జరిగినాయి. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య గారు ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి గారు పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమములు ఘనంగా పూర్తి చేశారు.

# జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

### జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు నివారించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**అన్నమయ్య జిల్లా జనవరి 30 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు నివారించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు మాదరాజు గంగాధర్ కోరారు.శుక్రవారం విజయవాడ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు మాదరాజు గంగాధర్, జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మురళి పాలొ ్గన్నారు.ఈ సందర్భంగా సాంబశివ, గంగాధర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను రాష్ట్ర సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, పని భద్రత లేకుండా కార్మికులను పని చేయిస్తున్నారని, కార్మిక సంక్షేమ చట్టాలు ఉల్లంఘించబడుతున్నాయని తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులను పెంచి, కార్మికులకు పనిభారం తగ్గించాలని కోరారు భవన నిర్మాణ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు తదితర వర్గాల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార




చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని, మున్సిపల్ డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని సమావేశంలో తెలిపారు.

# మహాత్మ గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన. ప్రజలు ప్రజా సంఘాలు

**గోపవరం జనవరి 30 (ప్రజా జ్యోతి న్యూస్):** మహాత్మ గాంధీ 78 వ వర్ధంతి సందర్భంగా బద్వేలు పట్టణం లోగల మహాత్మ గాంధీ విగ్రహాలకు ఆర్యవైశ్య వర్తక సంఘం పట్టణ అధ్యక్షులు,జిల్లా గౌరవాధ్యక్షులు మరియు యోగివేమన విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి,బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ గౌరవ సలహాదారులు రిటైర్డ్ ఇంజనీరు ఊరిబిండి జయరామిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటీషు పాలనలో వున్న భారత ప్రజలకు విముక్తి కలిగించడానికి మహాత్మ గాంధీ శాంతియుతంగా పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మ గాంధీ గారిని స్మరించుకోవడం



ప్రజలందరి భాధ్యత అన్నారు.గురుమూర్తి మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు స్వాతంత్రం కొరకు ప్రాణత్యాగాల చేశారు ఫలితంగా ఈరోజు మనమందరము స్వేచ్ఛ స్వతంత్రంగా జీవించగలుగుతున్నాము. వారు చేసిన పోరాటమే ఈరోజు మనము స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాము ఆనాడు మహాత్మా గాంధీ నాయకత్వం లో భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి గాంధీ గారు అహింస మార్గాన్ని ఎంచుకొని హింస వాదాని కి దూరంగా ఉండి స్వాతంత్ర్య పోరాటం ని కి నడుంబించినారు. వారి త్యాగ లే ఈరోజు మనం స్వేచ్ఛ వాదులుగా జీవించగలుగుతున్నాం ఇది ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన ఘట్టాలు వారందరినీ మనం స్మరించుకోవలసిన బాధ్యత భారత ప్రజలందరిదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు తులసి సుబ్రహ్మణ్యం,విశ్వనాదుల శ్రీరాములు,కొంజేటి వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జనవరి 30 ప్రజాజ్యోతి :** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి శుక్రవారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన అమరవీరుల దినోత్సవంగా దేశం నిర్వహిస్తుందని, శాంతి సత్యాగ్రహాల మార్గంలో గాంధీజీ బ్రిటిష్ వారిని ఎదిరించి ప్రజలను సంఘటితం చేసి స్వరాజ్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని, జాతిపిత గాంధీజీ అహింస సిద్ధాంతం దేశానికి స్వాతంత్రం తీసుకురావడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎందరో పోరాట యోధులకు స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు. దారపనేని రాజేంద్రప్రసాద్ జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు నడుం బిగిద్దాం.

### ములకనపల్లి గ్రామంలో పని ప్రదేశాల్లోకూలీలు..





**వి.ఆర్.పురం,జనవరి 30(ప్రజాజ్యోతి)** జాతిపిత మహా త్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని,ఆయన ఆశయాలకు ప్రతీకగా నిలిచిన మహాత్మా గాంధీ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపా డుకోవాలని కోరుతూ మండలంలోని ములకనపల్లి గ్రామంలో కూలీలుభారీ ఎత్తున ప్రతిజ్ఞ చేశారు.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంవిశిష్టత - కూలీలనినాదం,గ్రామీణ పేదలకు, రైతులకు,కూలీలకు ఉపాధి హామీ చట్టం ఒక కొండంత అండగా నిలిచిందని పేర్కొన్నారు.ఈచట్టం ద్వారా కలిగే ప్రయోజనాలను వారు ఈసందర్భంగా గుర్తుచేశారు.సమాన వేతనం,పురుషులతో పాటు మహిళలకు సమాన వేతనం, అందిస్తూ లింగవి వక్షను తొలగించింది. ?గ్రామాభివృద్ధికి ఈచట్టం కింద జరిగిన పనులు వ్యవసాయా భివృద్ధికి,మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పడ్డాయని వివరించారు.సామాజిక భద్రత వికలా ంగులకు ప్రత్యేక పనులు కల్పించడంతోపాటు,పనిప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించి శ్రమకు గౌరవాన్ని ఇచ్చిందన్నారు.ప్రభుత్వ నిర్ణయాలపైవ్యతిరేకత, కేంద్ర ప్రభుత్వం ఉపాధిహా మీచట్టం విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని సూచి ంచారు.చట్టంనుండి మహాత్మాగాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపా రు.పేదల 'పని హక్కును' కాలరాసే చర్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు."గ్రామీణ పేదలకు ప్రాణవాయువువంటి ఈచట్టాన్ని కాపాడుకోవడానికి ప్రతిఒక్కరూ ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో సవల మారయ్య,అన్నయ్య,పెద్ద సంఖ్యలో కూలీలు పాల్గొని,చట్ట పరిరక్షణ కోసం కలిసికట్టుగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.


## యూరియా కోసం రైతులు పడిగాపులు, తోపులాటలు.





**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**పోరుమామిళ్ల పట్టణంలోని ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపులో కావలసిన అంత యూరియా ఉండటంతో బార్లు తీరిన రైతన్నలు.ఎకరానికి 50 వేల రూపాయల పెట్టుబడి పెట్టి యూరియా కోసం పడి కాపులు కాస్తున్నాం అంటున్న రైతన్నలు, కారణం ప్రభుత్వం, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం అని ఆవేదనతో తెలుపుతున్న రైతన్నలు.పోరుమామిళ్ల పట్టణంలోని ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులు యజమానులు యూరియా అధిక రేట్లకు అమ్ముతుండడంతో ఇబ్బంది పడుతున్న రైతులు, వ్యవసాయ అధికారులు స్పందించి ఒక్కొక్క షాపు దగ్గర నుండి ఒక రైతుకు రెండు యూరియా మూటలు కూపన్లు ఇవ్వటంతో తగినంత స్టాకు లేకుండా కొంతమందికి రైతులకుమాత్రమే ఇవ్వడంతో, యూరియాకు వచ్చినటువంటి రైతులు నిరాశకు లోన్ అవుతున్నారు, రైతులు మాట్లాడుతూ పోరుమామిళ్లలోని ప్రతి ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్ లో యూరియాస్టాక్ ఎక్కువగా ఉంది, ప్రైవేటు ఫెర్టిలైజర్సడీలర్లు అధిగ రేట్లు కుఅమ్మాలని ఉద్దేశంతో రైతులకు 270 యూరియాఇవ్వటం లేదు,రైతులు 500 రూపాయలు ఒక మూటకు ఇస్తే యూరియా కావాల్సినంత యూరియా దుకాణదారుల దగ్గర ఉందన్న రైతన్నలు.అగ్రికల్చర్ అధికారులు ప్రైవేట్ ఫెర్టిలైజర్స్ షాపు యాజమాన్యానికి తలవొగ్గి పని చేస్తున్నారన్న రైతన్నలు ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి రైతులకు తగినంత యూరియా సంబంధిత సచివాలయాలకు సప్లై చేయవలసిందిగా రైతులు ప్రాధేయ పడుతున్నారు.

## అలరించిన చిన్నారుల చెక్కభజన...





**హోళగుంద, జనవరి 30,ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో శ్రీ సిద్దేశ్వర స్వామి మహారథోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి చిన్నారులు ప్రదర్శించిన చెక్కభజన చూపరులను ఆకట్టుకుంది. శ్రీ సిద్దేశ్వర స్వామి మహారథోత్సవం వేడుకల సందర్భంగా గురువారం లంక దహన కార్యక్రమం అనంతరం స్థానిక తేరుబజారులో చిన్నారుల చెక్కభజన ను ప్రదర్శింప చేశారు. ఇందులో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన చెక్కభజన శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల వరకు కొనసాగింది. చిన్నారుల చెక్కభజన ను చూడడానికి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. చెక్క భజనలో టిడిపి యువ నాయకుడు పకీరప్ప కూతురు చిన్నారి సౌమ్య చేసిన నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైకుంఠం యువసేన గిరి, టిడిపి యువ నాయకులు వలి బాష, శాలి అమాన్, పకీరప్ప, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పశు వైద్య కళాశాలలో కిసాన్ మేళా కార్యక్రమం

**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పశువైద్య కళాశాల ప్రొద్దుటూరు నందు ఈరోజు కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుపోషణ యాజమాన్యం మరియు ఇతర అనుబంధ రంగాల అధికారులందరూ కూడా వారి వారి శాఖల స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు వారి శాఖ తరపున అందుబాటులో ఉన్న సేవలను పరిశోధనలను విస్తరణల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు వైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జె.వి రమణ అలాగే ప్రత్యేక అతిథిగా ప్రొద్దుటూరు శాసనసభ సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి అలాగే అతిథులుగా విశ్వవిద్యాలయ విస్తరణ విభాగపు సంచాలకులు డాక్టర్ శోభామణి మరియు హైదరాబాదు నుంచి ఐసిఏఆర్ మాంస పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బసవ రెడ్డి, కడప వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సతీష్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి రామ శివ దీక్షిత్, కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట ప్రధాన శాస్త్రవేత్త బాలకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ రాజు కిషోర్ అలాగే కార్యక్రమం చైర్మన్ మరియు పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు రైతులకు అలాగే స్టాళ్లను ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులకు అందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే రైతులందరికీ కూడా ప్రతి శాఖ తరపున అందుబాటులో ఉన్నటువంటి సేవలు గురించి అందరూ వివరించారు. ఈ కార్యక్రమానికి మూడు రోజుల నుంచి తమ వంతు సహాయాన్ని అందించి కృషి చేసినటువంటి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం అందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 30** : చాగలమర్రి పట్టణం లోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నందు జాతిపిత మహాత్మాగాంధీ 78 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలే తన ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత దేశ విముక్తికై ప్రజల్లో స్వాతంత్ర ప్రేరణ కలిగించి సహాయ నిరాకరణ ఉద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం, సంపూర్ణ స్వతంత్ర తీర్మానం, దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మొదలైన ఉద్యమాలతో 1947 ఆగస్టు 15 న మనకు స్వాతంత్ర్యం లభించింది. ఆయన చేసిన కర్తవ్య బోధన పాటించి, విలువలను అనుసరించిన జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం అయింది. 1948 లో జనవరి 30 వ తేదీన ఢిల్లీ లో ప్రార్థనా సమావేశం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా హిందూ జాతీయవాది నాథూరామ్ గాడ్సే చేతిలో మహాత్మా గాంధీ హత్యకు గురయ్యారు. దీనిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన అమర వీరుల దినోత్సవంగా గాంధీజీతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన ఇతర మహనీయులకు నివాళులు అర్పిస్తూ దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీ వర్ధంతి జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కాసేపు మౌనం పాటించడం జరిగింది.

# ట్రాన్స్‌ఫర్ స్టార్..బదిలీలే ఆయనకు బహుమతులు..!!

**18 ఏళ్లలో 30 సార్లు.. వ్యవస్థను వణికించిన నిజాయితీ.**

**ఖాకీ నిబద్ధతకు 'ట్రాన్స్‌ఫర్' పరీక్ష!**

**తగ్గని పౌరుషం.. లొంగని శ్రీరామ్!**

**రాజీపడితే కుర్చీ.. ధర్మం కోసం నిలబడితే బదిలీ..ఇదీ అధికారి శ్రీరామ్ ప్రస్థానం**

**వ్యవస్థతో యుద్ధం.. 30 సార్లు స్థానచలనం!**



**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కొందరు అధికారులు ఏళ్ళ తరబడి ఒకే చోట తిష్టవేసేందుకు రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. కానీ, శ్రీరామ్ అనే పేరు వింటే ఆ వ్యవస్థే భయపడుతుంది. ఎందుకంటే ఆయన నిఘంటువులో రాజీ అనే పదానికి చోటు లేదు. 18 ఏళ్ళ సుదీర్ఘ పోలీస్ సర్వీసులో ఏకంగా 30 సార్లు బదిలీ కావడం అనేది భారత పోలీస్ చరిత్రలోనే ఒక అరుదైన, ఆశ్చర్యకరమైన విషయం..2007లో ముదిగుబ్బలో ఎస్ఐగా ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీరామ్ అడుగు పెట్టిన ప్రతి చోటా చట్టాన్ని కాపాడటమే తన ధర్మంగా భావించారు. రాజకీయ ఒత్తిళ్ళను పట్టించుకోకుండా, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ఆయన చేసిన నేరం.. అందుకే కేవలం 40 రోజులకే బదిలీ అయిన సందర్భాలు కూడా ఆయన కెరీర్‌లో ఉన్నాయి. కందుకూరు, పుట్టపర్తి, రాయదుర్గం, తాజాగా ప్రొద్దుటూరు.. ఇలా ఊర్లు మారాయి, కానీ ఆయన ధరించిన ఖాకీ డ్రెస్ విలువ మాత్రం మసకబారలేదు.

**కుటుంబానికి దూరం.. ధర్మానికి దగ్గర..!**

బదిలీ అంటే కేవలం ఒక ఊరు మారడం కాదు, కుటుంబం మొత్తం అతలాకుతలం అవ్వడం. 18 ఏళ్లలో 30 సార్లు సామాన్లు సర్దుకోవడం అంటే ఒక మనిషి ఎంతటి మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలి.. వ్యక్తిగత సుఖాల కంటే వృత్తి ధర్మానికే ఆయన పెద్దపీట వేశారు. అందుకే ప్రజల దృష్టిలో ఆయన ట్రాన్స్‌ఫర్ స్టార్. నిజాయితీగా ఉండటం కష్టమే కావచ్చు.. కానీ అది ఇచ్చే ఆత్మతృప్తి వెలకట్టలేనిదని శ్రీరామ్ పయనం నిరూపిస్తోంది. అధికారం ముందు తలవంచని ఇలాంటి అధికారులు ఉన్నంత కాలమే సామాన్యుడికి న్యాయంపై నమ్మకం ఉంటుంది. కుర్చీలు మారినా, ప్రాంతాలు మారినా.. శ్రీరామ్ లాంటి 'రియల్ స్టార్'ల సంకల్పం ఎప్పటికీ మారదు.

# ప్రొద్దుటూరు నుంచి తిరుమల పాదయాత్ర వెళ్లే భక్తులను కలుసుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి



**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డిఅలాగే తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆశీస్సులతో శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 5 వ సారి ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్రకు వెళ్ళే శ్రీవారి భక్తులను 3 వ రోజు ఒంటిమిట్ట దాటిన తర్వాత కలుసుకొని శ్రీవారి భక్తులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,నంద్యాల హరినాథ్ రెడ్డి,యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్,వడ్డి ఓబులేసు తదితరులు పాదయాత్ర సభ్యులను కలుసుకున్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ : సీపీయం పార్టీ

**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసిన సీపీయం పార్టీ నాయకులు**




**డోన్ ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి (విబి జీ-రాం జీ) చట్టం తీసుకువచ్చి గ్రామీణ ప్రజల జీవనోపాధి పై దెబ్బ తీసి కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకొనేందుకు పోరాడుతామని సీపీఎం పట్టణ మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, రామాంజనేయులు, సీఐటీయు పట్టణ కార్యదర్శి,మండల కో"కన్వీనర్ నాగమద్దయ్య లతో పాటు వ్యవసాయ కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోట్లవారి పల్లె లోని సీఐటీయు కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ,మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, రామాంజనేయులు, శివరాం,నాగ మద్దయ్య గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసిన అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూమహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి నేను అందరితో కలసి పోరాడుతాను.గ్రామీణ పేదలమైన మనకు 'పని' హక్కును కల్పించిన చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ఈ చట్టం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది. గ్రామాభివృద్ధికి తోడ్పడింది. పురుషులతో పాటు మహిళలకు సమానవేతనం ఇచ్చింది. వికలాంగులకు పనులు కల్పించింది. పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు ఏర్పాటు చేసింది. శ్రమకు గౌరవాన్నిఇచ్చింది. వ్యవసాయాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తోడ్పడింది ఈ చట్టం.పేదలకు పని హక్కును కాలరాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నాను.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తామని అందరి ఎదుట ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మధుశేఖర్, శ్రీనివాసులు,రాజశేఖర్,నాగేశ్వరరావు, ప్రతాప్, జయ చంద్రుడు, నాగరాజు, కుమార్ లతో పాటు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో హామీల సాధన కోసం ఎస్ టి యు దశలవారి పోరాటం

**తహశీల్దారుకు వినతి పత్రం ఇచ్చిన ఎస్టియు నాయకులు**




**హొళగుంద, జనవరి 30,ప్రజా జ్యోతి న్యూస్ -** ఆర్థిక అంశాలపై ఎన్నికల మేనిఫెస్టో హామీల సాధన కోసం ఎస్ టి యు దశలవారి పోరాటం నిర్వహిస్తోంది.ఈ పోరాటంలో భాగంగా శుక్రవారం ఎస్ టి యు మండల అధ్యక్షుడు శరన బసప్ప అధ్యక్షతన మండల తహసిల్దార్ నిజాముద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ టి యు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.12వ పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, 30% మధ్యంతర భృతిని(×=) తక్షణమే మంజూరు చేయాలని అన్నారు.ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల వివరాలు పే స్లిప్ లో తెలియజేసి వెంటనే చెల్లించుటకు తగుచర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల గౌరవ అధ్యక్షులు ఎస్ పోతరాజ్, రాష్ట్ర కౌన్సిలర్ కే మంజుల, జిల్లా కౌన్సిలర్లు దొడ్డ బసప్ప,మండల ప్రధాన కార్యదర్శి పాండురంగ, ఆర్థిక కార్యదర్శి శ్రీనివాసులు,వెంకటేష్, బీ టీ ఖలందర్, చిన్నపరెడ్డి, ధనుంజయ, ఈరన్న,సిహెచ్ విజయమ్మ,సరోజమ్మ,శిల్ప మేడం,తేజేశ్వర్ రెడ్డి,అపర్ణ, ఎస్ టి యు కార్యకర్తలు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# పోలవరం నిర్వాసితులకు ఆర్"అండ్"క్లారిటీ ఇవ్వాలి!..

**సర్పంచ్ పిట్టా రామారావు!..**



**వి.ఆర్.పురం,జనవరి30(ప్రజాజ్యోతి)**పోలవరం,నిర్వాసితుల ఆర్"అండ్"ఆర్,క్లారిటీ అడిగితే అధికారులు వ్యవహరించే తీరు చూస్తుంటే ఇబ్బందిగా ఉందని,సర్పంచ్ పిట్టా రామారావు, ఆరోపించారు. శుక్రవారం మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,పోలవరం నిర్వాసితబాధితులను,అధికారులు గందరగోళంలో పెడుతున్నారని ఆరోపించారు.ఇప్పటికే ఇంటి వ్యాల్యూషన్ అమౌంట్ పడని వాళ్ళు ఉన్నారని,మళ్ళీ ఆర్"అండ్"ఆర్,విషయంలో క్లారిటీ చెప్పకుండా తార్కారం చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఆర్"అండ్"ఆర్, లిస్టులో పేర్లు కొన్ని రాలేదని అడిగితే,ఏవ్వరూ ఆందోళన చెందొద్దని అధికారులు చెప్తున్నారు.లిస్టులో పేరు లేవుకదాని అడిగితే వస్తాయిలే అంటున్నారు.అధికారులు క్లారిటీగా చెప్పకుండా ఎందుకు దాటి వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.అలాగే 18 సంవత్సరాలు నిండినవాళ్ళు పేర్లు రాలేదని అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోతున్న పోలవరం బాధితులు తక్షణమే దీనిమీద పైఅధికారులు దృష్టిపెట్టి నోటిఫికేషన్లు వచ్చిన లిస్టు ఒకసారి వెరిఫికేషన్ చేసి మళ్లీ గ్రామసభలుపెట్టి పేర్లుచదివి పోలవరం ప్రాజెక్టువల్ల నష్టపోయిన బాధితులకి న్యాయంచేయాలని, ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నామన్నారు.సర్పంచ్ పిట్టా రామారావుతో పాటు ఎస్.టి.సెల్ అధ్యక్షులు కోటం జయరాజు,పాల్గొన్నారు.

# వాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చాలి...

**వాల్మీకి కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయాలి....**

**వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్..**

**వాల్మీకి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన నాయకులు...**




**హొళగుంద, జనవరి 30, ప్రజా జ్యోతి న్యూస్: -**రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి కార్పొరేషన్ కు వెంటనే నిధులు మంజూరు చేయాలని వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరు ద్ధరణ చేయాలన్నారు.వాల్మీకులు రాయలసీమ,కోస్తా ప్రాంతాల్లో బీసీ జాబితాలో ఉండడం దురదృష్టకరమన్నారుసమాజంలో అన్ని రంగాలలో వెనుకబడిన వాల్మీకుల అభివృద్ధికై ఇతర రాష్ట్రాల తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం వాల్మీకి సంఘం జాతీయ కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు చేతులమీదుగా వాల్మీకి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సెక్రటరీ మల్లికార్జున, టిడిపి కన్వీనర్ తిప్పయ్య, యువ నాయకులు బాగోడి రాము,కుడ్లూరు ఈరప్ప, రారావి సిద్ధు,మల్లి, వాల్మీకి సంఘం నాయకులు,కార్యకర్తలు, వాల్మీకి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీచట్టం!..

**ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ,నుయథావిధిగానేకొనసాగించాలలి!..**

**సి.పి.ఎం,పార్టీ నాయకులు!..**



**వి.ఆర్.పురం,జనవరి30(ప్రజాజ్యోతి)**గ్రామీణ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పించాలని,ఉపాధి వేతనాలను పెంచాలని కోరుతూ సి.పి.ఎం,పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు, వరరామచంద్రాపురం, మండలంలోని,రేఖపల్లిగ్రామంలో ఉపాధి కూలీలు ప్రతిజ్ఞ చేశారు.సి.పి. ఎం,పార్టీ,నాయకత్వంఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నఉపాధి కూలీలు,గ్రామీణ కార్మికుల జీవనోపాధికి కీలకమైన ఈ చట్టాన్ని ఎత్తివేయాలనే కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వాల కుట్రపూరిత చర్యలనువ్యతిరేకిస్తూ ఏకమై నిలుస్తామని ప్రకటించారు.ఇటీవలికాలంలో ప్రవేశపెట్టిన "రెండు పూటల పనివిధానాన్ని" వెంటనే రద్దు చేయాలని,డిమాండ్ చేశారు. గ్రామీణకార్మికుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీచట్టాన్ని మరింత బలోపేతం చేయాలనివారు కోరారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ నాయకులు,స్థానిక ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీచట్టం!..

**ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ,నుయథావిధిగానేకొనసాగించాలలి!..**

**సి.పి.ఎం,పార్టీ నాయకులు!..**



**వి.ఆర్.పురం,జనవరి30(ప్రజాజ్యోతి)**గ్రామీణ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పించాలని,ఉపాధి వేతనాలను పెంచాలని కోరుతూ సి.పి.ఎం,పార్టీ రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపుమేరకు,వరరామచంద్రాపురం,మండలంలోని,రేఖపల్లిగ్రామంలో ఉపాధి కూలీలు ప్రతిజ్ఞ చేశారు.సి.పి.ఎం,పార్టీ,నాయకత్వంఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నఉపాధి కూలీలు,గ్రామీణ కార్మికుల జీవనోపాధికి కీలకమైన ఈ చట్టాన్ని ఎత్తివేయాలనే కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వాల కుట్రపూరిత చర్యలనువ్యతిరేకిస్తూ ఏకమై నిలుస్తామని ప్రకటించారు.ఇటీవలికాలంలో ప్రవేశపెట్టిన "రెండు పూటల పనివిధానాన్ని" వెంటనే రద్దు చేయాలని,డిమాండ్ చేశారు. గ్రామీణకార్మికుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీచట్టాన్ని మరింత బలోపేతం చేయాలనివారు కోరారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ నాయకులు,స్థానిక ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కు సన్మానం...




**హొళగుంద,జనవరి 30, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పెద్దన్న సాధారణ బదిలీల్లో భాగంగా జొన్నగిరి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.హోళగుంద పోలీసు స్టేషన్ నందు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని బదిలీ అయిన సందర్భంగా హొళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్,పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ పెద్దన్నను శాలువ, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బదిలీలు సాధారణమేమనని,ఎక్కడ విధులు నిర్వహించిన నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు గౌరవం పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణం.... కమనీయం...

– కన్నులపండువగా వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

– అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల గోరింట గ్రామంలో కొలువై ప్రజల కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారమై విరాజిల్లుతున్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరి గింది.. ముందుగా స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాల తో ప్రత్యేకంగా అలం కరిం చి మండపానికి తీసుకు వచ్చారు. అనంతరం పురోహితుల వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ పట్టణం వస్తువులైన అక్షయ హోటల్ యాజమాని గురుగుబెల్లి మోహన్ ప్రసాద్ ,ఆయన సతీమణి లావణ్య చేతుల మీదుగా స్వామివారికి సుమారు ఐదు లక్షల విలువైన 30 గ్రాముల స్వర్ణ కిరీటమును వేణుగోపాల స్వామికి బహుకరించారు. అనంతరం శాస్త్రోక్తంగా మేళతాళాలు , డప్పు వాయిద్యాలతో కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతాడ వాసుదేవ రావు , రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బెండి రాజగోపాల్ రావు దంపతులు , ఆలయ ధర్మకర్త బొడ్డేపల్లి అప్పారావు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

– కింతలి వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఇతిరాజుల హేమలత

– పిల్లలవలస లో ఉచిత పశు వైద్య శిభిరం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం పిల్లలవలస గ్రామంలో స్థానిక సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కింతలి వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఇతిరాజుల హేమలత పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువులు , దూడలు,గొర్రెలు ,మేకలకు కీటక నాశనం ,గొర్రెల మశూచి టీకాలు , కోళ్ళ టీకాలు , కృత్రిమ గర్భధారణ , బంజరత్వ చికిత్సలు తదితర చికిత్సలు నిర్వహించారు. ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసే ఈ పశు విద్య శిబిరాలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ దమయంతి , యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ అశ్వినీ , జె రాజశేఖర్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికై కండాపు శ్రీనివాస రావు ముందడుగు

– రూ.80 వేల సొంత నిధులతో విద్యుత్ స్తంభాలు ,కరెంట్ లైన్ ఏర్పాటు

– కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. రాపాక పంచాయతీ వావిలపల్లి పేట గ్రామంలో శ్రీనివాస రావు రూ.80000 తన సొంత నిధులతో 5 విద్యుత్ స్తంభాలు , 250 మీటర్ల కేబుల్ కరెంట్ వైర్లు, 5 లైట్లు , 5 క్లాంపు సెట్స్ లతో గ్రామ ప్రాంభంలో కరెంట్ లైన్ వేయించారు. దీంతో గ్రామ అభివృద్ధి పట్ల తనకు ఉన్న బాధ్యతను చాటుకున్నారు. ఎంతో కాలంగా గ్రామస్తులు ఆ ప్రదేశంలో ఎదుర్కొంటున్న చీకటి సమస్యకు పరిష్కారం లభించడంతో హర్షం వ్యక్తం చేస్తూ శ్రీనివాస రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, కూటమి నాయకులు , కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుడిబండలో టిడిపి నాయకుల ఆగ్రహం

ఈరలక్కప్పపై తీవ్ర విమర్శలు

వైఎస్ఆర్సిపి అవినీతి, ఇళ్ల పట్టాల ఫోర్జరీపై ఆరోపణలు

1000 ట్రాన్స్ఫార్మర్లు, 220 బోర్లు

-- ప్రజలకు ఉపశమనం



**మడకశిర,(ప్రజా జ్యోతి) జనవరి 30: మడకశిర ఇంచార్జ్**

మడకశిర నియోజకవర్గ అభివృద్ధి అంశంపై గుడిబండలో టిడిపి నాయకులు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్పపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. “నీ స్థాయిని మించి మాట్లాడితే నీకు పుట్టగతులు ఉండవు” అంటూ ఘాటుగా హెచ్చరించారు. టిడిపి నాయకుల ఆరోపణలు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అవినీతి, ఉద్యోగాల కోసం డబ్బులు వసూలు, ఇళ్ల పట్టాల ఫోర్జరీ, సిమెంట్ బస్తాల దుర్వినియోగం వంటి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న మా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. అభివృద్ధి వివరాలు రైతులకు దాదాపు 1000 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు.తాగునీటి సమస్య పరిష్కారానికి 220 బోర్లు తవ్వింపు. డిఫెన్స్ ఫ్యాక్టరీ, సోలార్ ప్లాంట్, వక్క మార్కెట్ ఏర్పాటుకు నిధులు.హంద్రీనీవా జలాలు చెరువులకు తీసుకురావడం.నాయకుల వ్యాఖ్యలు “మడకశిర అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం, నీవు సిద్ధమేనా?” అంటూ ఈరలక్కప్పను సవాల్ చేశారు. “మా ఎమ్మెల్యే కమిషన్ల కోసం కాదు, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాడు” అని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి డి.శ్రీనాథ్ మూర్తి పేర్కొన్నారు. “రాజకీయ విలువలు తెలియని నీవు మా ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం మంచిది కాదు” అని క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ యాదవ్ హెచ్చరించారు.సమావేశం వివరాలుఈ కార్యక్రమం స్థానిక నాయకుడు శివకుమార్ ఇంటి ఆవరణంలో జరిగింది.సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, మండల ప్రధాన కార్యదర్శి డి. శ్రీనాథ్ మూర్తి, న్యాయవాది శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు 2019 సంవత్సరంలో వసంత... నేడు 2024 సంవత్సరంలో వసంత.. రాబోయే 2029 సంవత్సరంలోనూ వసంత..హ్యాట్రిక్ వసంత...!!!

పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం...!!




**జి.కొండూరు:( జనవరి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గానికి 2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో... నేటితరం నాయకుడిగా, అందరివాడిగా ఆనాడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజవర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ్యులుగా సుమారు 14 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపొందారు.అలాగే ఆనాడు వసంత శాసనసభ్యునిగా మైలవరం నియోజకవర్గం అభివృద్ధి పరుస్తూ... అన్ని వర్గాల ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ,అందరిని కలుపుకొని పోతూ... ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని అనడంలో అతియోశక్తి కాదు.కానీ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆనాడు వసంత ఎంతో పరితపించారు.నియోజవర్గంలో అన్ని రహదారులు గుంటలుగా ఉన్నాయని,అనేక దీర్ఘకాల సమస్యలు అలాగే మిగిలి ఉన్నాయని తలచి,నిధులు కోసం ఆనాడు వసంత పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోవడంతో,విసుగెత్తి మైలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం మారిన రాజకీయ పరిణామాలతో ఆనాడు వసంత తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగిందని చెప్పవచ్చు.ఈ తరుణంలో 2024 సంవత్సరంలో మైలవరం నియోజవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వసంత పోటీ చేయగా, ప్రజాదరణ పొందిన నాయకుడిగా...మరలా రెండోసారి కూటమి ప్రభుత్వం తరపున 43 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపొందడం విశేషంగా చెప్పవచ్చు.మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత గడిచిన ఈ రెండు సంవత్సరాల కాలంలో నేడు వసంత నియోజకవర్గం లోని అన్ని ప్రధాన రహదారులను నిర్మాణములు చేయడమే కాకుండా,పలుచోట్ల వంతెనలో చప్టలను నిర్మిస్తూ.. అవసరమైన చోట సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతూ... డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ, రైతాంగ సమస్యలను పరిష్కరిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత కలిగిన అర్హులందరికీ అందే విధంగా చూస్తూ, మహిళలకు ,యువతకు ప్రాధాన్యత ఇస్తూ మైలవరం నియోజవర్గ ప్రజల మనసుల్లో అందరివాడిగా నిలిచిన మహా నాయకుడు వసంత కృష్ణ ప్రసాద్ అని చెప్పవచ్చు. అలాగే రాబోయే కాలంలో 2029 సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం విభజన జరగకపోతే,మరల వసంత 2029లో మైలవరం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే, 50 వేల పై చిలుకు మూడోసారి హ్యాట్రిక్ శాసన సభ్యునిగా మైలవరం నియోజవర్గంలో నిలుస్తారని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఒకవేళ మైలవరం నియోజవర్గం విభజన జరిగితే,వసంత కృష్ణ ప్రసాద్ తిరువూరు గాని,తన సొంత నియోజకవర్గమైన నందిగామ గాని లేదా ఇబ్రహీంపట్నం,గొల్లపూడి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది...ఏమైనా మైలవరం నియోజకవర్గం ఏ సమస్యలు లేకుండా,గ్రూపు విభాగాలు లేకుండా,శాంతియుతంగా నియోజవర్గ ప్రజలు ఉండాలంటే ఇలాంటి శాంతి స్వరూపుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఉండాలని,నియోజవర్గ ప్రజల మనసుల్లో ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది...ఏమైనా పార్టీలకు అతీతంగా,ప్రజల్లో శ్రేయస్సు కోరుకునే ఏ నాయకుడైనా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని నీతి...నిజాయితీ కలిగిన నిజమైన నాయకుడు మన వసంత మన అందరి నాయకుడు వసంత అని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించాలి

మునిసిపల్ కమీషనర్ పి, శ్రీధర్





**కనిగిరి జనవరి 30 ప్రజాజ్యోతి :** పట్టణంలోని త్రాగునీటి వనరులు, రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించి వాటి బాగుగు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జలరక్ష మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని పాతకూచిపూడిపల్లి, మాచవరంలలోని నీటి ట్యాంక్ లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమీషనర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో గల నీటి సరఫరా ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను ఫిబ్రవరి నెల సేఫ్ వాటర్ మంత్ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. శుద్ధి చేయని భూగర్భజలాన్ని తాగడానికి లేదా వంట కార్యకలాపాలకు వినియోగించ వద్దని తెలిపారు. అవసరమైతే స్నానము మరియు ఇతర గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. కనిగిరి ఆర్.డబ్ల్యు,ఎస్ కార్యాలయంలోని సిపి.డబ్ల్యు,ఎస్ స్కీం మరియు బోర్ వెల్స్ ప్రాంతాలను సందర్శించి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగానికి అవసరమైన మరమ్మతులు, ట్యాంకుల శుభ్రపరిచే పనులు, పైప్ లీకేజీల సరిదిద్దే పనులను తక్షణం చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కనిగిరి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, పుర ప్రజలు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, మునిసిపల్ సిబ్బంది, ఒసచివాలయ ఎమినిటి సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలమ్మ ఆశ్రమం లో ధనురుహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**బ్రహ్మంగారి మఠం–ప్రజా జ్యోతి జనవరి 30 :** ధనురుహి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అమగంపల్లెలోని బాలమ్మ ఆశ్రమం లో వృద్ధులు, వికలాంగులు కలిపి సుమారు 90 మందికి అన్న వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ,మానవసేవే మాధవ సేవ అనే భావంతో ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం కృషి చేయాలని, సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం ద్వారా వారికి మేము మీకు ఉన్నాము అనే మానసిక ధైర్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పట్ల బాలమ్మ ఆశ్రమం నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ, ధనురుహి ఫౌండేషన్ అందించిన సహాయం నిజంగా ఆనందదాయకమని కొనియాడారు.ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, దాతలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి సమాజం పట్ల తమ ప్రేమను చాటుకోవాలని కోరారు.ధనురుహి ఫౌండేషన్ ప్రధాన లక్ష్యాలు,పేద కుటుంబాలకు అవసరమైన ఆహారం, దుస్తులు, వైద్య సహాయం, విద్యా మద్దతు అందించడం నిరుద్యోగ యువతకు మార్గనిర్దేశం,మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వృద్ధులకు అవసరమైన సహాయం అందించడం సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టేలా, సేవాభావంతో ముందుకు సాగడమే తమ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్‌ను గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన రహదారుల నిర్మాణంతో ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా లభించడమే కాకుండా గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

# గుండ్రా సతీష్ రెడ్డి సేవలు అభినందనీయం

## సోమశిలలో ఉచిత కంటి శస్త్ర చికిత్స మొబైల్ బస్సు యూనిట్లను ప్రారంభించిన మంత్రి ఆనం

## పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యం

## 5.32 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నాం

## పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా సోమశిలను అభివృద్ధి చేస్తాం

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**అనంతసాగరం జనవరి 30, ప్రజా జ్యోతి :** పేదలకు మెరుగైన కంటి చూపు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సోమశిలలో గుండ్రా సతీష్‌రెడ్డి నేతృత్వంలో హెల్పింగ్ హార్ట్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్స మొబైల్ బస్సు యూనిట్లను మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో సోమశిలలోనే మూడు రోజుల పాటు పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి చూపు అందించేలా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఇటీవల ఆత్మకూరులో గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ద్వారా సుమారు 600 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం సంతోషకరమని తెలిపారు. మెట్ట ప్రాంత అభివృద్ధికి సతీష్‌రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని మంత్రి ప్రశంసించారు.

**పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యత : మంత్రి ఆనం**

పేదల వైద్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఆనం చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.5.32 కోట్లతో 22 ఆరోగ్య భవనాలు నిర్మిస్తున్నామని, గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన భవనాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. మరో ఆరు నూతన ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించామని వెల్లడించారు పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**సోమశిలలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం**

సోమశిలను పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. త్వరలోనే ఆప్రాన్, హై లెవల్ కెనాల్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సోమశిలలో బోటింగ్, అతిథి భవనాలు, హోటళ్ల నిర్మాణాల కోసం పర్యాటక శాఖ అధికారులతో కలిసి త్వరలో పర్యటిస్తామని అన్నారు. సోమేశ్వరాలయాన్ని పూర్తి చేసి పెంచలకోనతో అనుసంధానం చేసి టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. అన్ని సౌకర్యాలు గల క్యారవాన్‌లతో టెంపుల్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. అనంతసాగరం మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తున్న ఔత్సాహికులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. సుమారు రూ.50 లక్షలతో సోమశిలలో ఒక్క ఇంచు కూడా మట్టి రోడ్డు లేకుండా సిమెంటు రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. తన హయాంలోనే సోమశిలలో గిరిజన గురుకుల పాఠశాల, ఐటీఐ కళాశాలలను నెలకొల్పామని గుర్తుచేశారు. అన్ని విధాల సోమశిలను అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, తాళ్లూరి గిరినాయుడు, స్థానిక నేతలు రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి, విజయ నర్సింగ్ రెడ్డి, శంకర్ నేత్రాలయ సభ్యులు రంజిత్, వైద్యులు గజేంద్ర కుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి జనవరి 30 ప్రజాజ్యోతి :** సత్యం,అహింస,ధర్మాన్ని ఆయుధంగా మలుచుకొని అఖండ భారతానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు జాతిపిత మహాత్మగాంధీ అని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించ్చారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్‌మాట్లాడుతూ భారత జాతిపిత,అహింసా ఉద్యమ నాయకుడు మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు విధిగా పాటించ్చాలన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ మేనేజర్ ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాయి రసూల్ హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై బాపట్ల ఉక్కుపాదం





**బాపట్ల జనవరి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మత్తు పదార్థాలు, గంజాయి నియంత్రణ చర్యల్లో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ, సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాల ఉత్పత్తి మూలాలను గుర్తించి పూర్తిస్థాయిలో అరికట్టే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 398 కేసులు నమోదు కాగా, ఏడు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే 61.370 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు వివరించారు. గత నెల రోజుల్లో మూడు కొత్త కేసులు నమోదైనట్లు చెప్పారు. బీహార్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి కూలి పనుల నిమిత్తం వచ్చే కొందరు వలసదారుల ద్వారా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించామని, ఈ నేపథ్యంలో రైళ్లు, రహదారులపై నిఘా మరింత పెంచామని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు తనిఖీలు నిర్వహించి గంజాయి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో జిల్లాలో 661 విద్యార్థుల క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో చైతన్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గంజాయి వినియోగానికి మరుగ్గా మారిన 71 ప్రాంతాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్‌గా ప్రకటించినట్లు తెలిపారు. ఆ ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా నిఘా కొనసాగుతోందని, సీసీ కెమెరాలు, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని అన్నారు. అవసరమైన వసతుల వివరాలను "బాపట్ల సేవా సేతు" వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, అక్రమ రవాణా, వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ డి.రామాంజనేయులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, బాపట్ల--చీరాల--రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

## ఎస్సై దిలీప్ కుమార్ గురజాల



**హోళగుంద,జనవరి 30,ప్రజా జ్యోతి న్యూస్** -విద్యార్థినీ, విద్యార్థులు మహిళా రక్షణ, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు వంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల పేర్కొన్నారు. దీని ద్వారా ఎటువంటి శిక్షలు అమలుతావుతాయన్న దానిపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సై దిలీప్ కుమార్ సూచించారు. హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై నేరాలు, ఫోక్సో చట్టం గురించి వివరించారు. బాల్యవివాహాల గురించి ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి, సైబర్ నేరాలు వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి తెలియజేశారు. సైబర్ మోసాల బాధితులు గోల్డెన్ అవర్ (మొదటి గంట)లో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే సైబర్ మోసాల నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి గారికి స్వాగతం పలికిన దద్దాల



**కనిగిరి జనవరి 30 ప్రజాజ్యోతి :** వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒంగోలు విచ్చేసిన సందర్భంగా కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆయనకు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే ఆర్థిక బకాయిలు చెల్లించాలి


## - ఎస్టీయు మండల అధ్యక్షులు ఈశ్వరయ్య



**దువ్వూరు,జనవరి 30 (ప్రజాజ్యోతి):** రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఇచ్చిన పిలుపు మేరకు మూడు దశల ఉద్యమంలో భాగంగా మొదటి దశలో దువ్వూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన తెలియజేసి,ఎస్టీయు మండల అధ్యక్షులు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ఎస్టీయు మండల అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ మా సమస్యలు 12 వ పి.ఆర్.సి సంఘం ఏర్పాటుతో పాటు 30% మధ్యంతర భృతి ప్రకటన, సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు, సరెండర్ లీవ్ బకాయిలు, మెడికల్ బిల్లుల చెల్లింపులు వంటి సమస్యల పరిష్కారం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మురళీ కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర బాబు మరియు కార్యకర్తలు వీరారెడ్డి, రామయ్య, నాగేంద్ర, తిరుపాలయ్య, దుర్గాప్రసాద్, రమేష్, పట్నాయక్, భాష, నాగరాజు, భాస్కర్, శంకర్, గురుప్రసాద్, షాకీర్, సుబ్బారెడ్డి, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోండి ...!!!

## మాపై ఎందుకు వివక్ష...!



**జి.కొండూరు:( జనవరి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** సమాజంలోని కొందరు వ్యక్తులు మేము చేసే సేవా కార్యక్రమాలు చూసి సహించలేక వివిధ మార్గాలలో ను,సాధనాలద్వారా అసత్య ఆరోపణలు ప్రచారాలు, సోషల్ మీడియాలో గత ఐదు రోజుల నుండి ప్రసారం చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని కొండూరు శ్యామల(హిజ్రా), ఎల్ విజయలక్ష్మిలు. ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం వారు విలేకరు లతో మాట్లాడారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామానికి చెందిన కొండూరు శ్యామల విజయలక్ష్మి లు తమపై వచ్చే విమర్శలు ఆరోపణలను ఖండించారు. తాము నిరంతరం గుంటూరు ,ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు మానవతా దృక్పథంతో పేదలకు, విద్యార్థులకు, వృద్ధులకు చేస్తున్నామని కానీ కొందరు తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక ,వివక్షత చూపుతూ తాడేపల్లిగూడెం చెందిన రాజు, పెనుమాక కు చెందిన రోశయ్యలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. అలాగే సదరు వ్యక్తులు పలు చోట్ల అశాంతిని కలగజేసి తమపై ఆపాదిస్తున్నారని వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకొనేలా ప్రభుత్వ అధికారులను ఫిర్యాదు చేయనున్నట్లు శ్యామల విజయలక్ష్మిలు విలేకరులు తెలిపారు.


# పర్యావరణ పరిరక్షణకు మియావాకి మొక్కలు పెంపకం.

## అదాని ఫౌండేషన్, అధాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్.



**ముత్తుకూరు జనవరి 30 (ప్రజా జ్యోతి ) :** పర్యావరణం పరిరక్షణ నిమిత్తం మియావాకి మొక్కలు పెంపకం అవసరమని ఆదాని ఫౌండేషన్ స్పష్టం చేసింది. ఆదాని కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ లిమిటెడ్ ప్రత్యేక దృష్టి పెట్టి పరిసర గ్రామాలను పర్యావరణ పరిరక్షణ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టింది. కృష్ణపట్నం, ముత్తుకూరు గ్రామపంచాయ తీలలో ప్రారంభించిన మోడల్ విలేజ్ డెవలప్మెంట్ ఇనీషి ఏటీవ్లో భాగంగా చలివేంద్రం గ్రామంలో మియా వాకి డెఫరేషన్ డెవలప్మెంట్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆదానికృష్ణపట్నం పోర్టు ప్రారంభించింది. శిక్షణ పొందిన మహిళలు యువకులు ద్వారా అటవీ జీవావరణ శాస్త్రాన్ని అభివృద్ధి చేయడానికి పద్ధతిని అనుసరించి తోటలో పెంపకానికి వెళ్లడానికి గ్రామస్తులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. చదరపు మీటర్లు చొప్పున మొక్కల పెంపకం చేపట్టే విధంగా శిక్షణాదారులకు పర్యావరణ బృందం తెలియజేసింది. ఆదాని కృష్ణపట్నం పోర్ట్ (ఏకేపీఎల్ ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి జగదీష్ పటేల్ ను సంప్రదించగా అటవీ అభివృద్ధి పద్ధతుల యొక్క భాగస్వామ్య విధానాన్ని అనుసరించి గ్రామస్తులకు మొక్కలు మరియు సేంద్రియ ఎరువులు అందించబడతాయని తెలిపారు. అదేవిధంగా పోర్ట్ ఆధారిత పరిసర ప్రాంతాల గ్రామాలలో అటవీ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి చెందే విధంగా ఆదాని ఫౌండేషన్. కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కలసి మియావాకి అటవీ అవగాహన ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అధికార వర్గాలు తెలిపాయి ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోర్టు అధికారుల బృందం పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభ్యులు వై.యస్ అవినాష్ రెడ్డిని కలిసి సత్కారం చేసిన - దువ్వూరు వైసీపీ యువ నాయకులు



**దువ్వూరు,జనవరి 30 ( ప్రజా జ్యోతి ) :** మైదుకూరు నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులుగా దుర్గం శివ నాగేంద్ర ను ఎంపిక చేసినందుకు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని నూర్ భాషా సంఘం అధ్యక్షులు శివ నాగేంద్ర, మైదుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి లు ఘనంగా సత్కరించారు. శుక్రవారం పులివెందులలోని ఎంపీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డిని శివ నాగేంద్ర, చంద్ర ఓబులరెడ్డిలు శాలువాతో సన్మానం చేశారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలి



**డోన్ ప్రజా జ్యోతి :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఎస్ టీ యూ ఏపి పిలుపు ఇచ్చిన మూడు దశల పోరాటంలో భాగంగా మొదటి దశలో భాగంగా 30.01.26 న ఎస్ టీ యూ డోన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామమోహన్ విశ్వనాథ్ ల అధ్యక్షతన డోన్ మండల ఉప తహసిల్దార్ నారాయణమ్మ కి వినతి పత్రం సమర్పించడం అయినది. రాష్ట్రకార్యదర్శులు ఇక్బాల్, జి.వి రమణ లు మాట్లాడుతూ జీవన వ్యయం నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయ, న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులురామదాసు,దేవేంద్రప్ప ,జానకి రాముడు, మౌలాలి, శ్రీనివాసులు, కిరణ్, నారాయణ, రామాంజనేయులు, షేక్షావలి, రమేష్, మునీంద్ర, చంద్రబాబు, జగన్, శివరామయ్య, ముబారక్ ,వెంకటేశ్వర్లు, మోహన్,పవన్, రంగనాథ్, వెంకటేశ్వర్లు, శివ ప్రసాద్, రమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ళ కుర్రోడు తీసిన ప్రేమ కడలి సినిమాకి కుటుంబ సమ్మేతంగా వెళ్లండి

– నాగార్జున రెడ్డి

**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల శ్రీ వెంకటేశ్వర సినిమా హాల్లో" ప్రేమ కడలి"సినిమా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా.రిలీజ్ కావడంతో. ఈ సినిమాలో నటించిన నటీనటుల ఆహ్వానం మేరకు. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు." ప్రేమ కడలి"మొదటి షోను. చూడడం జరిగింది. ఈ సినిమా చూసిన తర్వాత నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన. బి కోడూరు మండలం. పాయలకుంట్ల గ్రామానికి చెందిన. పిల్లి బోయిన నాని. కాశీనాయన మండలం. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన. ఎర్రి చెర్ల




సుబ్బారెడ్డి. నటించిన ఈ సినిమా కుటుంబ భరితంగా అందరూ చూడవలసిన సినిమా అని. మరియు ముఖ్యంగా నేటి యువత తప్పకుండా చూడవలసిన సినిమా అని. పట్టుదల కృషి ఉంటే ఏమైనా సాధించవచ్చు అని చెప్పే కథ ఏ .ఈ సినిమా అని . గ్రామ ప్రాంతాల్లో న్యాచురల్ గా. గ్రాఫిక్స్ లేకుండా. డూపులు లేకుండా. అశ్లీ లంగా. లేకుండా నిర్మించిన సినిమా "ప్రేమ కడలి"ఇటువంటి కుటుంబ సమేతంగా చూడదగిన సినిమాలు. ఈ మధ్యకాలంలో చాలా తక్కువ అని. కావున మన ప్రాంతం అబ్బాయిలు నటించిన సినిమాను. మన రాయలసీమ భాష. సంప్రదాయాలతో. ఈ సినిమాలో నటించిన నటీనటులకు. మంచిచిత్రంలో బాగా నటించి నందులకు. వారిని అభినందిస్తూ. ఈ సినిమాలో అందరూ చూసి వారిని ఆదరించి ఆశీర్వదించాలని. మీరు ఇంకా మంచి చిత్రాలు తీసి నటించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని నాగార్జున రెడ్డి గారు కోరారు.

## కుంటముక్కల గ్రామంలో పశువుల హాస్పిటల్ నందు మెడికల్ క్యాంప్...!!



**జి.కొండూరు:( జనవరి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో శుక్రవారం పశువుల హాస్పిటల్ నందు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో. మండల పశు వైద్య అధికారి శ్రీకాంత్ , జి. కొండూరు మండల ప్రధాన కార్యదర్శి, లంక నాగేశ్వరరావు,పాక్స్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి ,ఎంపీటీసీ జయలక్ష్మి గారు, కమ్మవరపు వెంకటేశ్వరరావు , గోల శ్రీనివాసరావు , మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



**పోరుమామిళ్ళ ప్రజాజ్యోతి న్యూస్:** పోరుమామిళ్ల టౌన్ శ్రీరామ్నగర్ కొత్తకోట శ్రీనివాసరావు గారి భార్య కొత్తకోట లక్ష్మీదేవి గారు కిడ్నీ వ్యాధి సమస్యతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు తిరుపతి సిమ్స్ ఆస్పత్రిలో మరణించడం జరిగినది అది తెలిసిన తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షులు నగరి భైరవ ప్రసాద్ గారు బద్వేల్ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ గారు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు తరువాత మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ ద్వారా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి గారు ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మొగల్ రహమతుల్లా, తుపాకుల ప్రసాదు, కోడూరు లక్ష్మీనారాయణ, పెద్దింటి సుబ్బరాయుడు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఉత్తమ తాసిల్దార్, ఉత్తమ సర్వేయర్ అవార్డు గ్రహీతల ను సన్మానించిన దళిత, ప్రజాసంఘాల నాయకులు



**గుంతకల్లు జనవరి 30 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ నుంచి ఉత్తమ తాసిల్దార్ అవార్డు పొందిన గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి మరియు ఉత్తమ సర్వేయర్ గా అవార్డు పొందిన సర్వేయర్ మంజుల లను పలు దళిత, ప్రజా సంఘాల, పార్టీలకు చెందిన నాయకులు గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ రమాదేవిని, సర్వేయర్ మంజులను కలిసి శాలవాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ శాఖ ఉన్నంత అధికారులు ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, గుంతకల్లు మండల పరిధిలోని ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించి, విధి నిర్వహణ లో భాగంగా తమ పనితీరును గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తాసిల్దారు గా రమాదేవి, ఉత్తమ సర్వేయర్ గా మంజుల అవార్డు అందుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని దళిత ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం. మహేంద్ర, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామి దాసు, రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తగరం. రామాంజనేయులు, ఆర్డీఎస్ నాయకులు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై. భీమ లింగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## 30 శాతంమధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలి.. ఎస్ టి యు.



**రుద్రవరం జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎస్ టి యుదశల వారి ఉద్యమం లో భాగంగా పిఆర్సి ని ఏర్పాటు చేసి తక్షణం 30 శాతం ఐ ఆర్ ప్రకటించి మేనిఫెస్టో లో పేర్కొన్న మెరుగైన పిఆర్సి మరియు సిపిఎస్ రద్దు తదితర పెండింగ్ బకాయిల విడుదల ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల కు ఇచ్చిన హామీల ను ప్రభుత్వం అమలు చేయాలి అని ఎస్ టి యు ఏపీ రుద్రవరం మండల శాఖ ఆధ్వర్యంలో , రుద్రవరం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఆదిశేషయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎస్ కన్వీనర్ సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్టియుఆధ్వర్యంలో ఫిబ్రవరి –10 న జిల్లా కేంద్రాలలో తలపెట్టిన ధర్నాకు అలాగే ఫిబ్రవరి25 న ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్ హబీబుల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురునాథ్, నరసింహారాజు, జిల్లా కౌన్సిలర్స్ ఉసేనయ్య, అబ్దుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడినవారిని ఆదుకున్న మాజీ మంత్రి

### మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 30: మడకశిర ఇన్చార్జ్ :** మధుగిరి–మడకశిర జాతీయ రహదారిపై వెటర్నరీ కాలేజీ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికులను కలచివేసింది. రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో గాంధీ సందేశ యాత్ర ముగించుకుని స్వగ్రామం నీలకంఠాపురం వెళ్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి కాన్వాయ్ అక్కడికి చేరింది.గాయపడిన వారిని చూసిన వెంటనే ఆయన వాహనాన్ని ఆపి, పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందిని పిలిపించి, గాయపడిన వారిని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరుతూ రఘువీరారెడ్డి ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ఆయన మానవత్వం స్థానికులను ఆకట్టుకుంది. సంఘటన స్థలంలో ఉన్న ప్రజలు రఘువీరారెడ్డి స్పందనపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ ఘటనతో, రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, మానవతావాదిగా కూడా రఘువీరారెడ్డి తన పాత్రను మరోసారి చాటుకున్నారు.

## ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరునే కొనసాగించాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోవిందు




**గుంతకల్లు జనవరి 30 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మార్చినందు కు నిరసనగా శుక్రవారం స్థానిక గాంధీ చౌక్ దగ్గర సిపిఐ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. జాతిపిత గాంధీ మహాత్ముని యొక్క వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి గోవిందు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు వీరభద్ర స్వామి, మాట్లాడు తూ జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసి త్ భారత్ జి.రామ్.జి పేరుతో కొత్త పథకం తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు తిరస్కరించాలన్నారు. సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగిం చాలని చేపడుతున్న ఆందో ళ నలు, నిరసనలు కార్యక్రమా లకు ప్రజలు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, సంపూర్ణంగా మద్దతు తెలపాలన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, రైతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకు లు దేవేంద్ర, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఎఐటియుసి మండల నాయ కులు సురేష్, ఈశ్వరయ్య, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు నేడే పెన్షన్ అందజేత



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 30 :** ప్రజల కోసమే పనిచేయుచున్న కూటమి ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తారీకు ఆదివారం కావడం వలన ఈనెల జనవరి 31వ తేదీ శనివారం రోజునే అర్హులైన పెన్షన్ దారులకు ప్రతి ఒక్కరికి సచివాలయ సిబ్బంది పెన్షన్లను అందజేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కావున పెన్షన్ దారులు అందరూ ఈనెల 31 శనివారం నాడు సచివాలయం సిబ్బంది చే పెన్షన్లు పొందాలని రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు తెలియజేశారు. అలాగే ఒకరోజు ముందు గా పెన్షన్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గుత్తి నరసింహులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.


## పంటకాల్వలోకి పెట్టిన మురుగు నీటి గొట్టాలు తొలగించాలి



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం అయినాపురం ఆర్ అండ్ బి రోడ్డును పునర్ నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు 7 కోట్ల నిధులు కేటాయించారు. బుధవారం నుండి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దీంతో కాలువకు ఆనుకుని ఉన్న రామాపురం గ్రామస్తులు గురువారం రాత్రి తమ ఇళ్లలోని మురుగునీరు, లెట్రిన్ గొట్టాలను పంట కాలువలోకి అమిర్చారని... దీనివల్ల సాగు, తాగునీరు జలాలు కలుషితం అవుతున్నాయని సోమదేవరపాలెం గ్రామానికి చెందిన రైతు సలాది జగదీష్ తో పాటు పలువురు ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్, ఇరిగేషన్, తాసిల్దార్, పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. ఈ గొట్టాలను తక్షణం తొలగించి నీటి కాలుష్యాన్ని నివారించాలని వారు ఆ ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే సోమిదేవరపాలెం, అయినాపురం గ్రామాలకు చెందిన రైతులతో భారీ ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.


## లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

### .12వ తేదీన సమ్మెను విజయవంతం చేయాలి



**తాళ్లపూడి, జనవరి30, ప్రజాజ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ ను తక్షణం రద్దు చేయాలని సిఐటియు తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం. సుందర బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తాళ్లపూడి రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సుందర్ బాబు కార్మికులతో మాట్లాడుతూ ఈ లేబర్ కోడ్స్ కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగించి పెట్టుబడి దారులకు కాంట్రాక్టులకు లాభం చేకూర్చుతాయని కార్మికులకు బేరసారలాడే శక్తిని నిర్వీర్యం చేస్తాయని, యూనియన్లు పెట్టుకునే హక్కును సమ్మె చేసే హక్కును లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని పని గంటల పెంపు మహిళలతో రాత్రి షిఫ్ట్ పనిచేయించాలనే విధానాలు కార్మికులు పోరాడు సాధించుకున్న చట్టబద్ధమైన హక్కులను ఈ లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయన్నారు. తక్షణం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 వ తేదీన జరగబోయే సమ్మెలో రైస్ మిల్ హమాలీ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సుంకర వెంకటేశ్వరరావు, శేషు ,అక్కాబత్తుల శంకరుడు, సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జంబులాపరమేశ్వరి అమ్మవారి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఎద్దుల బండ లాగు పోటీలు.



**రుద్రవరం జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ జంబులాపరమేశ్వరి అమ్మవారి 13వ వార్షికోత్సవ మహోత్సవం ఫిబ్రవరి 1, 2026 ఆదివారం రోజున జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించబడే వృషభరాజముల బండలాగుడు పందెములు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి, ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా ?25,000 నుండి ఆరో బహుమతి ?4,000 వరకు నగదు పురస్కారాలను దాతల సహకారంతో అందజేయనున్నారు. ఆధ్యాత్మికతతో పాటు వినోదాన్ని పంచేందుకు పట్టాభిరామ కోలాట బృందం చే కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తెలిపారు.

# కల్తీ నెయ్యి పాపం జగన్మోహన్ రెడ్డిదే

- సిట్ దర్యాప్తులో వెలువడిన వాస్తవాలు
- వాస్తవాలు బయటపడుతున్న కొద్ది వైసిపి నాయకుల్లో మొదలైన గుబులు
- భక్తుల మనోభావాలతో ఆడుకున్న గత వైసిపి సర్కార్
- కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుమల లడ్డూ కల్తీ చేయడం దుర్మార్గం
- కల్తీ నెయ్యి పాపానికి కాలమే వైసీపీ నాయకులకు బుద్ధి చెప్తుంది
- ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- ఎన్టీఆర్ నగర్ కాలనీలో మహా పాపం నిజం కార్యక్రమం





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** కలియుగ దైవం అయినటువంటి శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డూ లో కల్తీ నెయ్యి వాడిన పాపం మాజీ ముఖ్యమంత్రి , వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిదే అని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ నందు మహా పాపం నిజం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుద్ధి చేసి ప్రతీ ఒక్క మెట్టుకు పసుపు రాశి ,అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ లో కల్తీ నెయ్యి ఉపయోగించి గత వైసిపి ప్రభుత్వం హిందువుల మనోభావాలతో ఆడుకుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కల్తీ నెయ్యితో , జంతువుల కొవ్వుతో తయారు చేసిన సింతటిక్ నెయ్యితో పామాయిల్మరియు కెమికల్ కలిపిన ద్రవంతో లడ్డూ ప్రసాదం తయారు చేసి కోట్లలో కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. వందల కోట్ల అవినీతికి పాల్పడి కల్తీ నెయ్యి సరఫరా చేశారని , సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగులోకి రావడంతో వైసీపీ నాయకుల్లో వణుకు మొదలైందన్నారు. లడ్డూ కల్తీ చేయడం అంటే కేవలం అవినీతికి పాల్పడటం మాత్రమే కాదని ,కోట్లాది మంది భక్తుల విశ్వాసంపై దాడి చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపి పాలనలో హిందూ దేవాలయాల మీద దాడులు జరిగాయన్నారు. మహిమ గల తిరుమల దేవస్థానం ప్రతిష్ఠను భ్రష్టు పట్టించారన్నారు. వాస్తవాలు రుజువఅయ్యాక కూడా వైసిపి నాయకులు కవరింగ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుమల లడ్డూను కల్తీ చేయడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.అరాచకాలు ,దౌర్జన్యాలు తప్ప గత వైసిపి ప్రభుత్వం చేసింది ఏమి లేదని , కల్తీ నెయ్యి పాపానికి వైసీపీ నాయకులకు తగిన బుద్ధి కాలమే చెప్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు

# గ్రామీణ రహదారి దుస్థితి



**మైలవరం(ప్రజా జ్యోతి) :** మైలవరం మండల పరిధిలోని దొడియం గ్రామం నుండి మద్దిరెడ్డి పల్లెకు వెళ్లే గ్రామీణ రహదారి తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఉంది. ముఖ్యంగా ఈ రహదారి సింగిల్ రూట్ కావడంతో, లారీలు వంటి భారీ వాహనాలు వెళ్లినప్పుడు ఎదురెదురుగా వచ్చే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, పలు చోట్ల తార పూర్తిగా ఊడిపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. వ్యవసాయ ఉత్పత్తులు తరలించే లారీలు తరచూ ఈ మార్గంలో వెళ్లడంతో రహదారి మరింత దెబ్బతిన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.ఈ దారిలో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, పాఠశాల విద్యార్థులు నిత్యం ప్రయాణిస్తుండటంతో ప్రమాదాల భయం వ్యక్తమవుతోంది. అధికారులు స్పందించి రహదారి విస్తరణతో పాటు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గంజాయి రవాణాపై పోలీసుల పిడికిలి

**రూ.25 లక్షల గంజాయి పట్టివేత**

**జిల్లా ఎస్పీ**



**బాపట్ల జనవరి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే దిశగా జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న కఠిన చర్యల్లో భాగంగా మార్టూరు పోలీసులు భారీ విజయాన్ని నమోదు చేశారు. అక్రమంగా తరలిస్తున్న రూ.25 లక్షల విలువైన 198 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ వెల్లడించారు.శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఈ పట్టివేత జరిగినట్లు తెలిపారు.కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు మినీ ట్రక్కు ద్వారా గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్టూరు పోలీసులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావు నేతృత్వంలో ఈగల్ టీమ్‌తో కలిసి నిర్వహించిన తనిఖీల్లో KA54--9100 నెంబర్ గల బొలెరో మినీ ట్రక్కును ఆపి పరిశీలించగా, వాహనంలో 99 గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ఒక్కో ప్యాకెట్ సుమారు రెండు కిలోల బరువుతో మొత్తం 198 కేజీల గంజాయి ఉన్నట్లు నిర్ధారణ అయింది.జనవరి 30 ఉదయం నిందితులను అదుపులోకి తీసుకొని గంజాయితో పాటు అక్రమ రవాణాకు వినియోగించిన వాహనాన్ని, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు మార్టూరు పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. గతంలో గంజాయి కేసుల్లో పాల్గొన్న వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు.ఈ కేసులో ఫార్వర్డ్, బ్యాక్వర్డ్ లింకేజీలను పూర్తిస్థాయిలో గుర్తించి మరిన్ని అరెస్టులు చేపడతామని చెప్పారు. గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించిన అడిషనల్ ఎస్పీ జి.రామాంజనేయులు ఆధ్వర్యంలో మార్టూరు సీఐ వై.శ్రీనివాసరావు, ఎస్సై షేక్ సైదా, హెడ్ కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు, ఆంజనేయులు, కానిస్టేబుళ్లు రమేష్, నాగేశ్వరరావు, శివకుమార్, హోంగార్డులు రవి, రషీద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఒమ్మంగిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో భూసార పరీక్షలు



**కాకినాడ జిల్లా జనవరి 30(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించి,దానికి అనుగుణంగా పంటలు వేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఏవో జోకా అమృత తెలిపారు.ప్రత్తిపాడు మండలంలో ఒమ్మంగి గ్రామంలో ఎన్ఎంఎన్ఎఫ్ పథకంలో భాగంగా భూసార పరీక్ష నమూనాలను గ్రామానికి చెందిన రైతు కొప్పన రాజా పొలంలో సేకరించారు.ప్రత్తిపాడు మండలంలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతు పొలాల్లో 1021 మట్టి నమూనాలు సేకరించాలన్నారు.మట్టి పరీక్షలు చేయించుకునే రైతులు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది ద్వారా చేయించుకోవచ్చునని తెలిపారు.భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల లాభాలు ఏవో జోకా అమృత రైతులకు తెలిపారు.భూసార పరీక్ష చేయించి సమతుల్య పోషక పదార్థాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు.ఎరువులను సమర్థవంతంగానూ పొదుపుగాను వినియోగించవచ్చునని, భూసారాన్ని కాపాడవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ మండలాధికారి నికేశ్ వర్మ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ,ఉద్యాన సహాయకురాలు మల్లిక పాల్గొన్నారు.

# అనంతగిరి మండల విద్యా వ్యవస్థ పనితీరుపై దృష్టి సారించిన పాడేరు విద్యాశాఖ డీ.ఈ.వో.

**డిప్యూటీ డి.ఇ.ఓ. అనంతగిరిమండలం. జనవరి 30. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకు నియోజకవర్గం.అనంతగిరి మండలంలోగల వివిధ పాఠశాలల కొందరు ఉపాధ్యాయులు నెలల తరబడి పాఠశాలలకు హాజరుకాకుండా విధులకు ఎగనామం పెడుతున్నారని. ఉపాధ్యాయుల పనితీరు సక్రమంగా లేదని విద్యకు గిరిజన బిడ్డలు దూరం అవుతున్నారని.ఎగనామం పెడుతున్న ఉపాధ్యాయులకు అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ కొమ్ముకాస్తున్నారని.ఇష్ట రాజ్యాంగఎం.ఈ.ఓ డిప్యూటేషన్ పేరుతో ఉపాధ్యాయులను మారుస్తున్నారని. మొత్తం విద్యావ్యవస్థ కుంటుపడుతుందని ఆవేదనతో గిరిజన నాయకులుగా.గిరిజన బిడ్డలుగా.గిరిజన విద్యార్థి సంఘం నాయకులుగా.గిరిజన విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థి సంఘం నాయకులు బి.చంటి. మాధవరావు.బాబ్జి.స్వామి తదితరులు అనంతగిరి మండల విద్యా వ్యవస్థలో జరుగుతున్న కొన్ని అక్రమాలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ఆరోపణలు చేస్తున్నారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు చేస్తున్న ఆరోపణలలో ఎంతవరకు వాస్తవాలు ఉన్నాయో తెలుసుకునేందుకు గాను పాడేరు డివిజనల్ విద్యాశాఖ డీ.ఈ.వో రామకృష్ణ. డిప్యూటీ డి.ఇ..ఓ చెల్లయ్య ప్రత్యేక దృష్టి సారించినట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికే ప్రింట్ మీడియా.ఎలక్ట్రానిక్ మీడియాలో అనేక కథనాలు అనంతగిరి మండల విద్యా వ్యవస్థ పై రావడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా చాలా కోపంతో ఉన్నట్లు సమాచారం అందుకే డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం అధికారులు మానవ దృక్పథముతో విచారణ ప్రారంభిస్తే విద్యా వ్యవస్థలో జరుగుతున్న అనేక విచిత్రకరమైన వాస్తవాలువెలుగులోకి రావడం ఖాయమని మండల ప్రజలు భావిస్తున్నారు. మండల ప్రజలు కూడా విచారణ జరగాలని కోరుతున్నారు.


# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లాత్ బ్యాగ్ తయారీ పై ట్రైనింగ్ ప్రోగ్రామ్






**లిచింతూరు జనవరి 30ప్రజాజ్యోతి :** పీఎం – ఉష ఆర్థిక సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు భారత మహిళా వ్యవస్థాపకుల సమాఖ్య (కో?వే) సంయుక్తంగా శుక్రవారం క్లాత్ బ్యాగ్ తయారీపై ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛభారత్ సాకారం కావాలంటే పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులను విడనాడి పర్యావరణ హితమైన క్లాత్ బ్యాగ్స్ ను వినియోగించుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థినులకు క్లాత్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కో?వే నుండి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ చార్టర్ సెక్రెటరీ కె. విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి అనేకమందికి ఉపాధి కల్పించాలన్నారు. పీఎం – ఉష కోఆర్డినేటర్ జి. వెంకట్రావు మాట్లాడుతూ ఈ రెండు రోజుల శిక్షణతో ఆగకుండా ఈ బ్యాగ్స్ తయారీలో ప్రావీణ్యత సాధించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్. శేఖర్, డాక్టర్ కె. శకుంతల మాట్లాడుతూ ఇటువంటి తరగతులలో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించవచ్చునని వారి సొంత అనుభవాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. శైలజ,ఎస్. అప్పనమ్మ,తదితర అధ్యాపకులు, ట్రైనర్స్ వై. అరుణ, వై. గీతాభవాని, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి పాత పేరును కొనసాగించాలి



**గుంతకల్లు జనవరి 30 (ప్రజా జ్యోతి):** శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పాత చట్టం పునరుద్ధరణకు జరుగుతున్న ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం, కసాపురం గ్రామా ల పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులతో సిపిఎం నాయకులు కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని దెబ్బతీ సేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం వి బి జి రాం జీ పథకాన్ని తీసుకు రావడం గ్రామీణ పేదలపై దాడి చేయడమే... పాత చట్టం ఉపాధి హక్కుగా వ్యవసాయ కార్మికులు, కౌలు, పేద రైతులు, వృతిదారులు, ఇతర గ్రామీణ పేదలకు మేలు చేస్తుంది. పాత చట్టంలో కల్పించాల్సిన 100 రోజుల పనే అమలు కాలేదు. కొత్త చట్టంలో 125 రోజులకు పెంచామని చెప్పడం గ్రామీణ పేదలను వంచించడమే అవు తుంది. నిజంగా పని దినాల పెంపుకే అయితే పాతచట్టం లోనే దాన్ని సవరించవచ్చు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆపని చేయకుండా ఆ చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గం. కేంద్రం నిధుల వాటా 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించడం రాష్ట్రాలపై అదనపు భారం మోపడమే అవుతుందినీ అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి పాత ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణకు జరుగు ఉద్య మాలలో ఉపాధి కార్మికులంద రూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాము, యువజన సంఘం నాయకులు అరవింద్ ఉపాధి కార్మికులు తిమ్మాపురం గ్రామ స్తులు కృష్ణమూర్తి, పకీరప్ప, రషీద్ భాష, జయలక్ష్మి, వీరమ్మ, సావిత్రి, రంగమ్మ, గౌసియా, కసాపురం గ్రామస్తు లు రామంజి, నెట్టికల్లు, ఆంజనయ్య రాముడు, సావిత్రి, లక్ష్మీదేవి, సరోజ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం లో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ కు సమ్మె నోటీసు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటీయూసీ డోన్ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్,అబ్బాస్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాదు,మౌలాలి మహిళా కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి కనీస వేతనం 26000 ఇవ్వాలి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకలను ఆపాలి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి. మెడికల్ విభాగంలో కాంట్రాక్టు సిస్టన్ని రద్దుచేసి రెగ్యులర్ చేయాలి అనేక డిమాండ్స్ తో కూడిన నోటీసులు ఇచ్చి ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు.

# గుంటకల్ ఎమ్మెల్యే ని కలిసిన గుత్తి వర్కింగ్ జర్నలిస్టులు



**గుత్తి జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు వారి తనయుడు గుత్తి, పామిడి మండలం ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ను గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్టు మిత్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. గుత్తిలోనే వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం ను అడిగినట్లు వారు తెలిపారు

## ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్ దాడి చేయడం హేయమైన చర్య



**జనవరి 30 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ఎమ్మిగనూరు టౌన్ నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఉప కార్యాలయం నందు నేడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ ఈ రోజున సాయంత్రం పత్తికొండ నియోజకవర్గం, తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో వాకింగ్ కు వెళ్లిన సమయంలో ఆధిపత్య కులాలు కాపు కాసి ట్రాక్టర్ తో ఢీ కొట్టి ఇనుపరాడులతో దాడి చేయడం ఇది కేవలం ఆధిపత్య వర్గల వర్గ పోరని ఆగ్రహం వ్యక్తం చేసి బొందిమడుగుల రమేష్ మాదిగ కు ఏమైనా అయితే కర్నూలు జిల్లా మొత్తం బంద్ కు పిలిపిస్తామని హెచ్చరించి, ఎవరైతే అధిపత్య కులాలు దాడి చేశారో వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ హత్యాయత్నం కేసు నమోదు చేసి ముద్దాయిలను 24 గంటల్లో రిమాండ్ కు తరలించాలని మాట్లాడి, టిఎం రమేష్ అన్న ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. టిఎం రమేష్ అన్న త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, రాబోయే రోజుల్లో ఇలాంటి పరిణామాలకు గట్టిగా ఎదుర్కోవడానికి ఆధిపత్య వర్గాలపై తిరుగుబాటు చేస్తామని మాట్లాడడం జరిగింది.

## మానవ అక్రమణ రవాణాపై పోస్టర్ ఆవిష్కరణ




**జనవరి 30 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** న్యూ సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ద మూమెంట్ ఆఫ్ ఇండియా సంస్థ సారథ్యంలో వాక్ ఫర్ ఫ్రీడం పేరుతో నిర్వహించనున్నర్యాలీ కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జిల్లా ఎస్పీ శ్రీమతి అజిత వేజెండ్ల గారి చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థల సమాఖ్య వారితో ప్రారంభించడం జరిగినది. రేపు అనగా 31.01.2026 ఉదయం 10 గంటలకు బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోనిజడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నందు ర్యాలీ సమావేశం జరుగును అని న్యూ సేవా సంస్థ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్ తెలియజేసినారు. జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల సమైక్య జిల్లా కార్యదర్శి × వీ వీ సేవ సంస్థ ఖ ా ా బాబా సాహెబ్, జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు మహిళలు, యువకులు ఈ కార్యక్రమంలో, ర్యాలీలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల జనరల్ సెక్రటరీ బి.బాల చెన్నయ్య-ూాా=ణ సంస్థ అధ్యక్షుడు, సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు చిట్టిబాబు-ూా×ణ సంస్థ, జు. వినయ్ అల్లూరు మున్సిపాలిటీ నమస్తే కార్యక్రమం కోఆర్డినేటర్, ు.గాయత్రి నమస్తే కార్యక్రమం బుచ్చిరెడ్డిపాలెం తదితరులు పాల్గొన్నారు.

## పి యస్ ఎన్ రాజు చేతులుగా లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా కాట్రేనికోన. శ్రీ రామలక్ష్మి టెక్స్టైల్స్ మరియు ఎస్ ఆర్ ఎల్ షాపింగ్ మాల్ వారు మెగా లక్కీ డ్రాను ఈరోజు. టిడిపి సీనియర్ నాయకులు పి ఎస్ ఎన్.రాజు చేతుల మీదుగా లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా. సుంకర తేజ. 25 వేల రూపాయలు నగదు బహుమతి, రెండవ బహుమతి వాషింగ్ మిషన్. నక్క దుర్గా భవాని కందిపప్పు, మూడవ బహుమతి. వాషింగ్ మిషన్ పరశురాం అలాగే 60 బహుమతులు కూడా షాపింగ్ మాల్ నందు బట్టలు కొన్న కస్టమర్లకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కృష్ణ, కంచు స్తంభం సోనీ, సుంకర పవిత్ర కుమార్, పాల్గొన్నారు

## 2026-జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న ప్రాణదాత సేవా సమితి బంటనహల్ హనుమంతు



**గుంతకల్లు జన్వరం 30 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తిరుపతి జిల్లా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నరసింహాయ్య, శ్రీ రాజ రాజేశ్వరి పీఠాధిపతి స్వామీజీ చేతుల మీదగా గుంతకల్లు పట్టణానికి చెందిన ప్రాణదాత సేవా సమితి బంటనహాల్ హనుమంతు 2026 జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకో వడం జరిగింది. అనంతపురం జిల్లా గుంతకల్లు నుండి ప్రాణదాత సేవా సమితి ద్వారా బంటన హాల్ హనుమంతు నిర్వహిస్తు న్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బంటనహాల్ హనుమంతు మాట్లాడుతూ 2026 జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు కు నన్ను ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డ్ నాకు రావడానికి సహకరించిన మా సభ్యులు. రక్తదాతలుకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారా లు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లో చదివించి బాల,బాలికల భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

ఎమ్మెల్యే అమిలినేని.
పాఠశాల తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని,డీఈఓ.
ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తరగతి గది నిర్మాణం ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని.
పాఠశాల కోసం గోపాలప్ప అనే రైతు భూమి ఇవ్వడం గొప్ప విశేషం.
నియోజకవర్గాన్ని మొత్తం తోడుగా ఉండి అభివృద్ధి చేస్తా.
నీటి సమస్య తీరేవరకు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం.
పాఠశాల స్థలం కోసం 5 లక్షల రూపాయలు స్వంత నిధులు అందించిన అమిలినేని.
అనంతపురం జిల్లా త్వరలో సస్యశ్యామలం కాబోతోంది.
125 రోడ్లకు ఎస్టిమేషన్స్ పంపితే చాలా వరకు రోడ్లు మంజూరయ్యాయి,వచ్చే ఆరు నెలల్లో చాలా వరకు రోడ్లు మంజూరు అవుతాయి.





**కళ్యాణదుర్గం : జనవరి 30,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో ఉన్నత పాఠశాల కోసం స్థలం పరిశీలనకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి గ్రామస్థులు,టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని భక్త కనకదాసు విగ్రహానికి,వడ్డే ఓబన్నకు పూలమాల వేసి ముందుకు సాగారు.పాఠశాల విద్యార్థులు తమ నృత్యాలతో పాఠశాలకు ఆహ్వానం పలికారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు గారితో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కలసి పాఠశాలలో నిర్మించిన తరగతి గదిని,ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన మరొక తరగతి గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామంలో పర్యటించినప్పుడు ఏదైతే చెప్పామో నేడు అదేవిదంగా అభివృద్ధి చేయడం కోసమే పనిచేస్తున్నాం. పాఠశాల భవనం కోసం ఎక్కడా కూడా ప్రభుత్వ భూమి లేకపోవడంతో మరో అవకాశం లేక గ్రామ సమీపంలో గోపాలప్ప అనే వ్యక్తిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఒప్పించి భూమిని ఇచ్చేలా చూశారని అందుకోసం నా వంతుగా నా స్వంత నిధులు 5 లక్షల రూపాయలు ఇచ్చానన్నారు.విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నారా లోకేష్ గారి చొరవతో నా వంతు బాధ్యతగా పనిచేస్తున్నా అన్నారు.వచ్చే ఆరు నెలల్లో నియోజకవర్గంలో చాలా వరకు రహదారులు మంజూరు చేయించి నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని,బీటీపీ ప్రాజెక్ట్ ఒక్కటే కాదు పేరూరు ప్రాజెక్ట్ కూడా ఆపేశారని తెలిపారు.అనంతరం కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైన మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు.అదే విధంగా కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ గారు పనిచేస్తున్నారని,అందులో భాగంగానే విద్యార్థులకు సమస్య అని ఒక్క మెసేజ్ చేసినా కూడా స్పందించి ఆ సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలుపుతూ,నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉండి అభివృద్ధి చేస్తాం,మరియు నీటి సమస్య తిరేవరకు ట్యాంకర్లు సహాయంతో ఏర్పాటు చేస్తామని,ముఖ్యంగా మన అనంతపురం జిల్లా త్వరలో సస్యశ్యామలంగా కాబోతుందని,ఇక కళ్యాణదుర్గం సీసి రోడ్ల పరంగా చూస్తే సుమారు 125 రోడ్లకు ఎస్టిమేషన్ పంపితే చాలా వరకు రోడ్లు మంజూరు అయ్యాయని,అయితే వచ్చే ఆరు నెలల్లో చాలా వరకు రోడ్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గంజాయికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర ప్రారంభం

సైకిల్ యాత్ర ప్రారంభించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు



**గుంతకల్లు జనవరి 30 (ప్రజా జ్యోతి):** గంజాయిని నివారించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరియు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద సైకిల్ యాత్ర ప్రారంభమైంది. ఈ సైకిల్ యాత్రను సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మరియు ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్ర మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా యువత ను విద్యార్థుల జీవితాలను నాశనం చేయడానికి గంజాయి మహమ్మారిని అమ్ముతూ గంజాయి ముఠా ప్రయత్నిస్తున్నదన్నారు. గుంతకల్లు పట్టణంలో కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యా ర్థులే లక్ష్యంగా చాక్లెట్ల రూపం లోనూ సిగరెట్ల రూపంలోనూ ఫెవికాల్ రూపంలోనూ గంజాయిని అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొని ప్రయోజకులవ్వా ల్సిన విద్యార్థులు మరియు సమాజంలో భావి భారత పౌరులుగా ఉన్నతంగా బ్రతకా ల్సిన యువత గంజాయి ముఠా కబంధహస్తాల్లో చిక్కి బలి పశువులవుతున్నార న్నారు. రాజకీయ పార్టీల అండ దండలతో గంజాయి ముఠా విచ్చలవిడిగా చిలరేగిపోతు న్నారన్నారు. పాఠశాలలు కళాశాలలే టార్గెట్గా గంజాయి ముఠా రెచ్చిపోతుంటే పోలీసు వ్యవస్థ నిచ్చేష్టులయ్యారు న్నారు. ఇటువంటి తరుణంలో గంజాయి రహిత గుంతకల్లు సాధించాలనే ఉద్దేశంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరియు భారత ప్రజాతంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను చైతన్య పరచా లని ఆకాంక్షతో అనంతపురం జిల్లా వ్యాప్తంగా 29వ తేదీ నుండి సైకిల్ యాత్ర నిర్వహిస్తు న్నామన్నారు. ఈ యాత్రలో భాగంగా రెండవ రోజు గుంత కల్లు పట్టణంలో మొదలై పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు సదస్సు నిర్వహిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు, చిన్న,సాయి,వంశీ, వరుణ్, విష్ణు,అభిరామ్, గణేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు ప్రతీక ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు

- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి విశేషమైన కృషి
- ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకత్వానికి ఆయన పరిపాలన నిదర్శనం
- ఆంధ్రరాష్ట్ర వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా ప్రభుత్వ విప్ బోండా ఉమా జన్మదిన వేడుకలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న కూటమి నాయకులు , కార్యకర్తలు




**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రజా సేవకు ప్రతీకగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు నిలుస్తున్నారని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. శుక్రవారం నాడు 57 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ( న్యూ రాజ రాజేశ్వరీ పేట) నందు బోండా ఉమా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ,ఎమ్మెల్యే అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే బోండా ఉమా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ ,త్రాగు నీరు ,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు నిరుపేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం కల్పించడం ఆయన ప్రత్యేకత అని గుర్తుచేశారు. ఇటువంటి పుట్టినరోజు వేడుకలు సంబరాలు మాత్రమే కాదని ,ప్రజల హృదయాల్లో ఆయన పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,టి. ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు ,టిడిపి నాయకులు , కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు

## వైకాపా ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు..... కుట్రలు చేసినా అధికారం లోకి వస్తాం


పార్టీ శ్రేణులకు రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి ..... దిశ నిర్దేశం.



**ముత్తుకూరు, జనవరి 30 (ప్రజా జ్యోతి) :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరు ఆపలేదని ఎన్ని కుట్రలు చేసినా కూడా అధికారంలోకి వస్తామని పార్టీ శ్రేణులకు రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన ముత్తుకూరుకు విచ్చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సంస్థాగత కమిటీల పైన మాజీ మంత్రి సమీక్ష చేశారు. అనంతరం మాజీ మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక మేరకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిపివేసేందుకు సమ్మతించినట్లు ఆయన విమర్శించారు. శ్రీశైలంలో దిగు స్థాయి నుండే తెలంగాణ రాష్ట్రం రోజుకు ఎన్ని టీఎంసీలు నీరు తరలించకపోతే ఆంధ్రప్రదేశ్ పాలకులు మూడు టీఎంసీలు నీరు తీసుకోలేకపోతున్నారని రాష్ట్ర మాజీ మంత్రి ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో ఉన్నటువంటి కార్యకర్తలు నాయకులకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తగిన గుర్తింపు కల్పిస్తామని మాజీ మంత్రి భరోసా కల్పించినారు. నేలటూరు ప్రాంతంలో తమ ప్రభుత్వంలో ఫిషింగ్ జెట్టి నిర్మాణ పనులు 25 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పనులు అప్పగిస్తే అర్ధాంతరంగా ఆ పనులు నిలిపివేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని రాష్ట్ర మాజీ మంత్రి సందేహాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీని 41 వేల రూపాయలకు ఇస్తామని చెప్పిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇంకా ఎందుకు ఇవ్వలేకపోతున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు

# కంటి సమస్యతో బాధపడే వారికి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి

గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు జనవరి 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం లోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారంతో పట్టణంలోని స్థానిక ట్రావెల్స్ బంగ్లాలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. ఈ సందర్భంగా గురువారం గుంతకల్ ట్రావెల్స్ బంగ్లా పేదవారికి ఉపయోగపడే ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని గుమ్మనూరు నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో వయసు పరిమితి లేకుండా చేయడం జరుగుతుందినీ అన్నారు. దీనితో పాటు కంటి ఆపరేషన్ కి వెళ్లే వారికి బీపీ షుగర్ గుండె సంబంధించిన ఐ జి ఎస్ పరీక్ష లు మన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయడం జరిగింది నీ అన్నారు. కంటిలో పొర, చూపు మసక, కంటినొప్పి, నీళ్లు రావడం, చూపు తగ్గడం వంటి అన్ని రకాల కంటి సమ స్యలను ఉచితంగా పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమనే వారిని మీ ఇంటి నుండి బస్సు ద్వారా బళ్లారి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేష న్ కూడా చేస్తారునీ ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి మీ ఇంటి వద్దనే చేరుస్తారునీ అన్నారు. ఆపరేషన్ పేషెంట్ తో పాటు మరొకరిని కూడా వెంట తీసుకు వెళ్ళవచ్చు అందరికీ భోజన సదుపాయా లు కూడా వారే కల్పిస్తారు. మనిషి అవయవాల్లో కళ్ళు ప్రధానం దానిని నిర్లక్ష్యం చేయకండినీ అన్నారు. వాహనదారులు ఆటో డ్రైవర్లు ముఖ్యంగా రాత్రి పగలు కష్టప డి ఆటోలు తోలుతుంటారు. డ్రైవర్ ఆరోగ్యంగా ఉంటేనే ప్రయాణికుల సురక్షితంగా ఉంటారు.కాబట్టి మీరు కూడా ఈ ఉచిత కంటి పరీక్షల అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మీ అందరి సహకారంతో కేవలం 30 రోజుల్లోనే కర్నూలు జిల్లా నుండి అనంతపురం జిల్లా గుంతకల్లు కి వచ్చిన ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం ని గెలిపించినందుకు కృతజ్ఞత భావంతో అభి వృద్ధితోపాటు, సామాజిక సేవలు నిర్వహిస్తున్నామునీ అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంలో దూసుకుపోతుం ది పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఫ్రీ బస్సు, అన్నదా త సుఖీభవ, మరియు ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా 15 వేల రూపాయల కూడా అందించడం జరిగిందినీ అన్నారు. రేపటినుండి ఒక్కొక్క రోజు ఒకచోట పరిటాల కళ్యాణ మండపం , కసాపురం గ్రామం, రామలింగ కాంప్లెక్స్, నాగసముద్రం శిబిరాల నిర్వహిస్తారు ఇక్కడ తప్పిన వారు అక్కడ పోయి పరీక్షలు చేపించుకోవచ్చు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, వార్డ్ ఇంచార్జ్ అంజి,హరి,ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, మైనార్టీ నాయకులు గుజిరి మొహమ్మద్ ఖాజా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఫజులు, కూటమి ప్రభుత్వం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన రహదారులు... ఇప్పుడు అభివృద్ధి బాట పట్టాయి.

సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు.

ప్రజల రోజువారీ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన అధ్వాన్నపు రోడ్లకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దొరికింది.

వర్షాకాలం వస్తే చెరువుల్లా మారి వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన రహదారులు ఇక గతం కాబోతున్నాయి.

**జనవరి 30..( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి ) :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో వంకవారిగూడెం గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది ఇందులో భాగంగా, వంకవారిగూడెం నుంచి జీలుగుమిల్లి వరకు సుమారు రూ. 1.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా శంకుస్థాపన చేశారు.శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి,



పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**అభివృద్ధికి రహదారులే వెన్నెముక..** ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రవాణా వ్యవస్థ పైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు."రహదారులు బాగుంటేనే వాణిజ్యం, విద్య, వైద్యం వంటి రంగాలు పుంజుకుంటాయి.గత కొంతకాలంగా ఈ మార్గంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, యుద్ధ ప్రాతిపదికన ఈ నిధులను మంజూరు చేయించడం జరిగింది" అని ఆయన పేర్కొన్నారు.ఈ రోడ్డు నిర్మాణంతో వంకవారిగూడెం గ్రామస్థులకు మండల కేంద్రమైన జీలుగుమిల్లితో నేరుగా, సులభమైన ప్రయాణ సౌకర్యం కలుగుతుంది.

**.నాణ్యతలో రాజీ లేదు.:** పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజల హర్షం:** రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానిక రైతులు, విద్యార్థులు మరియు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు తమ్మన సాంబశివరావు,దుర్గారావు,పసుపులేటిప్రసాద్,స్థానికస ర్పంచ్, సంబంధితఅధికారులు,గ్రామస్తులుతదితరులుపాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న వైకాపా గుంతకల్ నియోజకవర్గ స్థాయి కమిటీల సంస్థాగత నిర్మాణ సమావేశం




**గుంతకల్లు జనవరి 30 (ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 1న ఆదివారం ఉదయం10 గంటలకు గుంతకల్లు పట్టణంలోని గుంతకల్లప్ప కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం స్థాయి గ్రామ వార్డు సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశం మాజీ ఎమ్మెల్యే, వైకాపా గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ డం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు లు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, అనంతపురం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా వైకాపా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరాం రెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ పరిశీలకులు బోయ తిప్పే స్వామి, ముఖ్య నాయకులు హాజరై సంస్థాగత కమిటీల నిర్మాణ శైలిని వివరిస్తారు. కావున ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వార్డ్ ఇన్చార్జిలు, పట్టణ, మండల నాయకులు,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ముఖ్య నాయకు లు పార్టీ శ్రేణులు,పార్టి అను బంధ సంఘాల, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,కమిటిల సభ్య లు గ్రామ వార్డు కమిటిల సభ్యులు,కార్యకర్తలు, అభిమా నులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసింది గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఎం డి ఆర్ ఖలీల్, పి.రాము తెలిపారు.

# మోతుగూడెం గ్రామ పంచాయతీలో వైసీపీ కమిటీల ఏర్పాటు

గ్రామ అధ్యక్షులుగా మంచిని కృష్ణ ఎన్నిక



**మోతుగూడెం, జనవరి 30 (ప్రజాజ్యోతి):** మోతుగూడెం గ్రామ పంచాయతీలో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మోతుగూడెం గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా మంచిని కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గ్రామంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా యూత్ కమిటీ, రైతుల కమిటీ, మహిళా కమిటీ, సోషల్ మీడియా కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ కమిటీలను నియమించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లోమండల అధ్యక్షులు రామలింగారెడ్డి,సెక్రటరీ మడ్డు శివ రామకృష్ణ,జడ్పీటీసీ మురళి,ఎంపీపీ అమల,సర్పంచి ఆర్.కె.టి. సీత,ఉపసర్పంచ్ సుజాత,వైసీపీ నాయకులు వేపకాయల శ్రీను, వేగిరాజా రెడ్డి,త్రిమూర్తులు,కే. రామచంద్ర మూర్తి,ఏసు,జంపిని వెంకట్, గణేష్,మహిళా నాయకులు పారుపల్లి పార్వతి,ముల్లూరి రమాదేవి,ఏ. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# హిందూతత్వం, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు!

అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు – ఆర్ సి డి ఎస్



**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరఫున జాతీయ అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి, జాతీయ వర్కింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు లెక్కల మణికంఠ రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ విడుదల చేసిన ప్రకటన!కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం వంటి అత్యంత పవిత్రమైన అంశంపై ఆధారరహిత ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం. జంతు కొవ్వు కలుపుతున్నారనే అపోహలను వ్యాప్తి చేసి భక్తుల్లో అనవసర ఆందోళన కలిగించడం దురదృష్టకరం. విచారణలు, అధికారిక స్పష్టీకరణల తర్వాత అలాంటి ఆరోపణలకు ఆధారాలు లేవని వెల్లడైన నేపథ్యంలో కూడా ఈ అంశాన్ని వక్రీకరించడం తగదు. ఈ తరహా విషయాల్లో నిజానిజాలు నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని భారత సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో గుర్తు చేసింది. నిర్ధారణ లేకుండానే అప్పటి బాధ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహించిన మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని లక్ష్యంగా చేసుకుని నిందలు వేయడం అన్యాయం. అదేవిధంగా రోజా గురించి వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం, అసభ్యంగా మాట్లాడడం అత్యంత ఖండనీయమైనది. రాజకీయ భేదాలు ఉండవచ్చు, కానీ వ్యక్తిగత దూషణలు సమాజానికి హానికరం. హిందూ ధర్మంలో ఆరాధ్యమైన దేవతలు, ఆలయాలు, సంప్రదాయాల గురించి తక్కువ చేసి మాట్లాడటం ఎవరికీ శ్రేయస్కరం కాదు. పవిత్ర దైవ స్వరూపాల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం భక్తుల విశ్వాసాలపై నేరుగా దెబ్బ కొట్టినట్టే. భక్తి విషయాల్లో సంయమనం, గౌరవం అత్యవసరం.అందువల్ల హిందూ తత్వం మీద గానీ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదంపై గానీ తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే వెంటనే అరెస్టులు చేసి, భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి అసత్య ప్రచారాలకు ముందుకు రాకుండా ప్రభుత్వం తీవ్రంగా వ్యవహరించాలని మేము స్పష్టంగా కోరుకుంటున్నాము.అలాగే హిందూ సంఘాలవారు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకుని, భవిష్యత్తులో ఎవరూ హిందూ ధర్మం, దేవాలయాలు, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. సమాజంలో అవగాహన కల్పిస్తూ, భక్తుల విశ్వాసాలను కాపాడే దిశగా ముందుకు రావాలి. భక్తుల విశ్వాసాలను కాపాడటం, దేవాలయాల గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎవరైనా---ఎంత పెద్ద నాయకులైనా, ఎంత పెద్ద హోదాలో ఉన్నవారైనా---ధర్మం, దైవ విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడితే సమాజం సహించదు. పరస్పర గౌరవం, బాధ్యతాయుతమైన మాటలు, నిజాల ఆధారంగా మాట్లాడటం ద్వారానే మన సంస్కృతి, విశ్వాసాలు రక్షించబడతాయి.

# గాంధీ వర్ధంతి సందర్భంగా జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ

దేశభక్త జైభారత్ సంస్థ సేవలు ప్రశంసనీయం

– పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి



**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను పరిరక్షించేందుకు జాతీయసమైక్యత, మతసామరస్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, విశ్వమానవ సోదరభావం పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా అహర్నిశలు శ్రమిస్తున్న జైభారత్ స్వచ్ఛందసంస్థ సేవలు ప్రశంసనీయమని, హిందూ – ముస్లిం సమైక్యత కొరకు సంస్థ చేపట్టిన కార్యక్రమాలు దేశ లౌకిక వాదాన్ని పటిష్టపరిచే విధంగా, దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా ఉన్నాయని, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దివ్యాంగులతో సమైక్యతార్యాలీ నిర్వహించి, వారికి చేయూతనందించడం అభినందనీయమని, జైభారత్ సంస్థ రాష్ట్రఅధ్యక్షులు విశ్వధర్మ ఓబులేసు సేవలు అమూల్యమైనవని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని, జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనం నుండి దివ్యాంగులు, స్వచ్ఛంద సేవకులు సమైక్యతా ప్రదర్శన నిర్వహించి, పూలంగళ్ళ సర్కిల్లో దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం నినాదాలు చేస్తూ, నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ సర్కిల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించి, భారతదేశ అఖండత, సమగ్రత కొరకు పాటుపడతామని ప్రతిన పూనారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ సీఐ సీతారామిరెడ్డి చేతుల మీదుగా జై భారత్ సంస్థ సభ్యులు దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, జై భారత్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె విశ్వధర్మ ఓబులేసు, కార్యవర్గ సభ్యులు మహబూబ్ బాషా, భరత్, షేక్ వలి, సూర్యసేన్, గంగరాజు, శివయ్య, మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో 59.4 మెట్రిక్ టన్నుల యూరియా

డిబిటి పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి




**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అధిక మోతాదులో యూరియా పంటల కు వాడితే చీడ పీడల ఉధృతి,అధికం అలాగ్ నేల స్వభావం దెబ్బతింటుంది. ముద్దనూరు మండలంలోని ఆయా రైతు సేవా కేంద్రాల్లో 59.4 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క రైతు సేవా కేంద్రానికి 9.9 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, అలాగే అవసరం ఉన్న రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, తీసుకొని వెళ్లి డిబిటి పద్ధతిలో యూరియా బస్తాలు పొందాలని తెలిపారు. అవసరం ఉన్న రైతులు మాత్రమే యూరియా తీసుకెళ్లాలని అలాగే అనవసరంగా యూరియా ను పంటలకు వాడ రాదని, అవసరం మేరకే,ఆయా పంటలకు సిఫారసు చేసిన మేరకే పంటలకు ఉపయోగించాలని తెలిపారు. మండలంలోని శెట్టివారిపల్లె, యామవరం బొందల కుంట, కె తిమ్మాపురం,పెనికలపాడు 1 ,పెనికలపాడు 2 , రైతు సేవా కేంద్రాల్లో యూరియా ఉందని వ్యవసాయ అధికారి తెలిపారు .రేపు ఉదయం యామవరం రైతు సేవా కేంద్రంలో యూరియా కావాల్సిన రైతులు డిబిటి పద్ధతిలో ఒక్కొక రైతుకు రెండు బస్తాలు చొప్పున పంపిణీ చేస్తామని తెలిపారు.కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుత్తి సునామా జకని మాత దేవి మహోత్సవంలో పాల్గొన్న చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్:** గుత్తి పట్టణం గుత్తి ఆర్ఎస్ లో ఉన్న సునామ



జకనీమాత దేవి మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిచేనేత మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ లిశ్రీ వెంకట శివుడు యాదవ్ ముందుగా జకని మాత దేవాలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికారు అనంతరం వారు జకని మాత అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ మరియు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఇండియాలోనే జకని మాత దేవాలయం ఎక్కడ లేదు మన గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణంలో జకని మాత దేవాలయం ఉండడం ఇక్కడున్న కటిక సోదరులు చాలా అదృష్టవంతులని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కటిక సోదరులను చాలా ఆదుకుంది అలాగే రాబోయే రోజులలో వారికి పెద్ద పీఠం వేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

# రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం.



**కళ్యాణదుర్గం ప్రతినిధి : జనవరి 30,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో నేడు పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్)లో భాగంగా బసివిని, జోగిని మహిళల నుండి ప్రత్యేక పిర్యాదుల స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వసంత బాబు,డివిజనల్ స్థాయి నందు గల తహశీల్దార్లు,యంపీడిఓలు,డివిజన్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. కార్యక్రమంలో బసవిని,జోగిని స్త్రీల నుండి దాదాపు 25 అర్జీలను స్వీకరించడం జరిగినది. బసవిని,జోగిని స్త్రీలు ముఖ్యంగా పెన్షన్,ఇంటి స్థలం కావలెనని అర్జీల ద్వారా కోరడం జరిగినది. రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 5వేలు అందజేత



**జనవరి 30 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ):** కౌతాళం మండలం, గుడి కంబాళి గ్రామంలో నిర్మించ తలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఎమ్మిగనూరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి తరపున కమిటి కన్వీనర్ యస్.దేవసహాయం, కో- ఆర్డినేటర్స్ కదిరికోట ఆదెన్న, జి. ఆనంద్ చైతన్య మాదిగలు శుక్రవారం గుడికంబాళి గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటి సభ్యులకు రూ.5 వేలు అందజేశారు. 2026 ఫిబ్రవరి 8న జరుగు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా దళిత,గిరిజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, సుమాల అంతోని, గుడి కంబాళి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ముదకప్ప, అంప య్య,విజయ్ కుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

- 16 కేజీల గంజాయి స్వాధీనం
- ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ , ఎస్. ఐ బాలరాజు తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఒరిస్సా నుండి రాజస్తాన్ కు షూట్ కేసులో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి అక్రమంగా తరలిస్తున్న 16 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని , నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని స్తానిక పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమని ,అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సి.ఐ సత్యన్నారాయణ హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానస్పద వ్యక్తులపై ,కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## రమేష్ అన్నపై దాడి అమానుషం

దోషులపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

అలసత్వం వహిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

-- ఎదురూరు బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి





**కడప ప్రజాజ్యోతి జనవరి 30:** కర్నూలు జిల్లా బొంది మడుగుల గ్రామంలో ఒకరికి జరిగిన అన్యాయంపై న్యాయ పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం. రమేష్ అన్నపై స్థానికంగా కొందరు యువకులు దారుణంగా దాడికి పాల్పడటం అత్యంత హేయకరమైన చర్య అని రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు తీవ్రంగా ఖండించారు. రమేష్ అన్నను ట్రాక్టర్‌తో గుద్ది, రాడ్లతో దాడి చేయడం అమానుషమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం కోసం పోరాడుతున్న నాయకుడిపై ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సమస్య మరింత పెద్దది కాకముందే పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ఈ ఘటనకు బాధ్యులైన దోషులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసులు అలసత్వం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా దళితులంతా ఏకమై ఈ దాడికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి (ఎంఆర్పీఎస్ఎస్) డిమాండ్ చేస్తోంది.

# కళింగ సీమ ప్రాంతానికి న్యాయం జరగాలి

- వెనుకబాటుతనానికి ముగింపు పలకాలి
- ఇచ్ఛాపురం నుండి తుని వరకు విస్తరించిన కళింగ సీమ ప్రాంతంపై జరుగుతున్న అన్యాయాలపై విస్తృత చర్చ
- భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పనగా పెద్దల సలహాలు ,సూచనలు
- కళింగ సీమ ప్రాంతం గళం విప్పే సమయం ఆసన్నం కానుంది
- ఇచ్ఛాపురం ,పలాసకు చెందిన కొంతమంది వ్యక్తులతో పప్పల రమేష్ కుమార్ విస్తృత చర్చ
- రాష్ట్ర రాజకీయ పటంలో కళింగ సీమ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెట్టడమే తన ధ్యేయం
- పప్పల రమేష్ కుమార్



**ఇచ్ఛాపురం ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఇచ్ఛాపురం నుండి తుని వరకు విస్తరించిన కళింగ సీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని పప్పల రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు ఇచ్ఛాపురం ,పలాస కు చెందిన కొంతమంది వ్యక్తులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు కళింగ సీమ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు ,నిర్లక్ష్యం ,రాజకీయ అవమానాలపై ఆయన లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా పప్పల రమేష్ కుమార్ మాట్లాడుతూ కళింగ సీమ ప్రాంతం ఎందుకు వెనుకబడిందో, అభివృద్ధికి ఎందుకు దూరమవుతోందో అన్న అంశాలపై లోతుగా అధ్యయనం చేయడంతో పాటు, కళింగసీమ అనే పేరు ఈ ప్రాంత ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కళింగసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై ప్రజలను చైతన్యపరచేందుకు, ఉద్యమ రూపంలో పోరాటం చేయాలన్న సంకల్పంతో ముందుకురావడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆలోచనలో భాగంగా మేధావి వర్గం, ప్రముఖులు, విద్యావంతులను కలిసి కళింగ సీమ ప్రాంత సమస్యలను వారి ముందు ఉంచానని పేర్కొన్నారు. గత నెల రోజులుగా కళింగసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై ఉద్యమం చేపట్టే ఉద్దేశంతో పలువురిని కలుస్తున్నానని, వారి నుంచి అనూహ్యంగా మంచి స్పందన లభిస్తుందని పప్పల రమేష్ తెలిపారు. చరిత్రను తిరగేస్తే కళింగసీమ ప్రాంతం నుంచి ఉద్దండులైన రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు వెలుగులోకి వచ్చారని, కానీ దురదృష్టవశాత్తూ ఒక్కరైనా ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి కాలేకపోవడానికి కారణం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మన ప్రాంత నాయకులను ముఖ్యమంత్రి స్థాయిలో చూడాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు .ఆ లక్ష్యాన్ని సాధించాలంటే అందరి సహకారం అవసరం" అని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు. కళింగసీమ ప్రాంత ప్రజల హక్కులు, గౌరవం, అభివృద్ధి కోసం ఈ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పలాస నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న కళింగసీమ ప్రాంతానికి చెందిన మేధావులు, ప్రముఖులను కలిసి తాను చేపట్టబోయే కార్యచరణను వారి ముందుంచారన్నారు. తన సిద్ధాంతాలు ,లక్ష్యాలను వివరించి , కళింగ సీమ ప్రాంతంపై బ్రతికే ప్రజల భవిష్యత్తు కోసమే తన పోరాటం అని ఆయన స్పష్టం చేశారు. కళింగసీమ ప్రాంతానికి న్యాయం జరిగే వరకు, ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు, గౌరవం వచ్చే వరకు తన ఉద్యమం ఆగదని తెలియజేశారు. త్వరలోనే స్పష్టమైన కార్యాచరణతో ప్రజల ముందుకు వస్తామని, కళింగసీమ ప్రాంతాన్ని రాష్ట్ర రాజకీయ పటంలో ప్రత్యేకంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# దొంగతనాలపై జాగ్రత్తగా వుండాలి

### ప్రొద్దుటూరు రూరల్ సీఐ యం.నాగభూషణ్ ఆధ్వర్యంలో పిఎన్ఆర్ ఎస్టేట్‌లో కాలనీ వాసులతో సమావేశం.



**జనవరి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

"జాగ్రత్త... దొంగలు గమనిస్తున్నారు -- మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది, అప్రమత్తతే మీ భద్రత" అనే నినాదంతో ప్రొద్దుటూరు పట్టణంలోని పిఎన్ఆర్ ఎస్టేట్లో దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు రూరల్ సీఐ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రస్తుతం బంగారం ధరలు పెరిగిన నేపథ్యం కారణంగా, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ఇంటి దోపిడీలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. కాలనీ ప్రజలు, ముఖ్యంగా ఇంటి వద్ద ఉండే మహిళలు, అప్రమత్తంగా ఉండాలని సి ఐ సూచించారు. ఇంటికి బలమైన తాళాలు ఏర్పాటు చేయాలి కుక్కలు పెంచడం ద్వారా అప్రమత్తత

వీలైతే ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

అలాగే బంగారం, వెండి ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. "చిక్కు, వెంట్రికలు, అమ్ముతాం" అని చెప్పి ఇంటింటికి తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గమనించి, రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు

ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ మరియు ఎల్ హెచ్ ఎం ఎస్ కు సమాచారం ఇవ్వాలి

కాలనీ లో వీధుల్లో వాకింగ్ చేసేసమయములో బైకుల్లో వచ్చి మహిళల మెడలో ఉన్న చైన్లు లాక్కొని పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రజలు మరో పట్టణాలు లేదా గ్రామాలకు వెళ్తున్నప్పుడు, ఎల్ హెచ్ ఎం ఎస్ ఉపయోగించి తాము ఉన్న ప్రదేశం, లొకేషన్ మరియు ప్రయాణ వివరాలు పోలీస్‌కి అందజేయాలని సీఐ సూచించారు. అనుమాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసుల కు తెలియ చేయాలి. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.


# ఆజాద్‌నగర్‌లో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన గ్రామ సభ




**చింతకొమ్మదిన్నె, జనవరి 30 :** వై.ఎస్.ఆర్. కడప జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు ప్రజారోగ్య కార్యక్రమాలు నిరంతరంగా అమలు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా పీహెచ్‌సీ సి.కె. దిన్నె పరిధిలోని ఆజాద్‌నగర్ సచివాలయంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ సభకు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎల్ ఎ టి ఓ) డాక్టర్ రవి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర , ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మనోహర్ పీఎంఓ సుబ్బారాయుడు , డీపీఎంఓ లక్ష్మీనారాయణ ఎంపీహెచ్ఎస్ జనార్ధన్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు లి"స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం"లిపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13, 2026 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం, అలాగే కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను నిర్మూలించి గౌరవాన్ని కాపాడటమే ముఖ్య లక్ష్యమని వారు వివరించారు. డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి అని, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందిస్తున్న ఎం.డి.టి ( ఎం డి టి -- మల్టీ డ్రగ్ థెరపీ) మందులతో వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, చికిత్స మధ్యలో ఆపకుండా పూర్తి కాలం మందులు వాడాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే శాశ్వత వైకల్యాలను నివారించవచ్చని చెప్పారు. డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ చర్మంపై తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, మచ్చలపై స్పర్శ తగ్గడం, చేతులు--కాళ్లలో నరాల బలహీనత, వేళ్ల వంకరలు, కళ్ల సమస్యలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. పీఎంఓ సుబ్బారాయుడు డీపీఎంఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల భయాలు, అపోహలు అవసరం లేదని, వారు సాధారణ ప్రజలతో కలిసి జీవించవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులను సమాజం నుండి వేరుచేయడం తప్పని, వారికి మానవీయ సహకారం అందించి గౌరవంగా జీవించేలా అందరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందని ఎంపీహెచ్ఎస్ జనార్ధన్ తెలిపారు. చివరగా "కుష్టు వ్యాధి నయం అయ్యే వ్యాధి -- వివక్షను ముగిద్దాం, గౌరవాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రజలంతా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారులు, ఆరోగ్య సహాయకులు, స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ పనులు...!!

**జి.కొండూరు:( జనవరి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయడానికి కుడా వీలు లేకుండా ఉండగా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారి సూచనలతో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ గారు, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) పర్యవేక్షణలో జంగిల్ క్లియరెన్స్ పనులు నేటి మధ్యాహ్నం నుచి ప్రారంభం



అయ్యాయి ఈ కార్యక్రమం లో పజ్జూరు జగన్, యూనిట్



ఇంచార్జ్ బెజవాడ గణపతి రావు, బూత్ కన్వీనర్ పజ్జూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో గాంధీ వర్ధంతి సందర్భంగా కేవీపీఎస్ నివాళులు

### ఉపాధి హామీ పరిరక్షణకు కేవీపీఎస్ ప్రతిజ్ఞ



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 30: మడకశిర ఇంచార్జ్:** మడకశిర పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనుభవం లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి వందరోజుల పని కల్పించే మంచి ఉద్దేశ్యంతో అమలులోకి వచ్చిందని తెలిపారు. మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించడం, వలసలు తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ చట్టం రూపొంది ంచబడిందని ఆయన పేర్కొన్నారు.అయితే, 2025లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "బి.వి.జి. రామ్ జీ" చట్టం గ్రామీణ పేదలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉందని ఆయన విమర్శించారు.కేవీపీఎస్ మండల కార్యదర్శి బి. రవి మాట్లాడుతూ కొత్త పథకం అమలులోకి వస్తే కేంద్ర నిధులు 90% నుంచి 60%కు తగ్గుతాయని, రాష్ట్రాలపై భారాన్ని 10% నుంచి 40%కు పెంచుతారని తెలిపారు. గ్రామాలకు అవసరమైన పనులు ఎంచుకునే అధికారం కేంద్రం చేతిలోకి వెళ్లిపోతుందని, కూలీల స్థానంలో యంత్రాలు, కాంట్రాక్టర్లు వస్తారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు, వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించేందుకు గ్రామీణ పేదలను ఐక్యం చేసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# షరతులు లేకుండా దివ్యాంగులందరికీ వైద్య సేవలు అందించాలి



### దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి

**రాయచోటి జనవరి 30 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 14 మండలాల నుండి వైద్య సేవల కోసం వచ్చే రాయచోటి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎటువంటి సరుకులు లేకుండా దివ్యాంగులందరికీ వెంటనే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం అయన రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రకరకాల జర్గకాలిక సమస్యలతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి షరతులు లేకుండా వైద్య సేవలు అందేలా చూడాలన్నారు.రాయచోటి చుట్టుపక్కల ఉన్న మండలాల్లోని చాలా మంది దివ్యాంగులు పలు రకాల వైద్య సేవల కోసం రాయచోటి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారన్నారు.అయితే అటువంటి దివ్యాంగులను షరతులకు మినహాయించి అప్రూవ్స్ చేయండి,ఈ ప్రూఫ్స్ తీసుకురండి అంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది వారిని ఇబ్బందులు పెట్టకుండా,క్యూలో నిలబెట్టకుండా వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.వైద్యులు కూడా దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి సకాలంలో వైద్య సేవలు అందించి,ఏ సమస్య రానీయకుండా ప్రత్యేకంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు నాగులయ్య,సుబ్బరాయుడు,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉడుంవారిపల్లెలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జనవరి 30 ప్రజా జ్యోతి :** రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామం ఉడుంవారిపల్లెలో శుక్రవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీ యంగా మమేకమయ్యారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై కార్యకర్తలు,నాయకులుతో ఆయన చర్చించారు.వలీమా వేడుకల్లో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డిఅనంతరం ఉడుంవారిపల్లెలో జరిగిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త సలాం కుమారుడైన మస్తాన్ వలీమా వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మహిళల రక్షణే లక్ష్యంగా పోలీస్ ట్రైనింగ్



**బాపట్ల జనవరి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అవగాహన–సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశ హాలులో ఈ కార్యక్రమం జరిగింది.మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్. ఉమేష్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో మహిళలపై జరిగే నేరాల స్వరూపం, బాధితుల పట్ల పోలీసులు వ్యవహరించాల్సిన విధానం, శక్తి టీమ్‌ల పాత్ర, హెల్ప్‌లైన్ సేవల వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఫిర్యాదు స్వీకరణ సమయంలో సున్నితత్వం, గౌరవభావం అత్యంత ముఖ్యమని తెలిపారు. అలాగే వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందుతున్న వైద్య, న్యాయ, మానసిక సహాయ సేవలపై సిబ్బందికి వివరించారు.క్షేత్రస్థాయిలో మహిళల రక్షణకు కమ్యూనిటీ పోలీసింగ్, సాంకేతిక సమన్వయం కీలకమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, గ్రామ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసిన జగన్మోహన్ రెడ్డి

- పవిత్రమైన తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం హేయనీయమైన చర్య
- లడ్డూ విషయంలో రూ. 350 కోట్ల అవినీతికి పాల్పడిన జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి
- సిట్ నివేదిక ఇచ్చిన ఇంకా బుకాయిస్తున్న వైసిపి నేతలు
- వైసీపీ చేసిన పాపానికి తగిన శిక్ష తప్పదు
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**కోట్లాది మంది ప్రజల ఆరాధ్యదైవం అయినటువంటి తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసి గత వైసిపి ప్రభుత్వం హిందువుల మనోభావాలతో ఆడుకుంది అని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహా పాపం నిజం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస టీడీపీ కార్యాలయం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసి రూ. 350 కోట్ల అవినీతికి పాల్పడిన జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిట్ నివేదిక ఇచ్చిన క్షమాపణ చెప్పాల్సింది పోయి వైకాపా నాయకులు బుకాయిస్తున్నారని అన్నారు. ఎవరి లబ్దికోసం అప్పట్లో టీటీడీ నిబంధనలను మార్చారని ,అడ్డంగా దొరికిపోయినట్టికీ నిజం ఒప్పుకోకుండా దబాయించడం వైకాపాకే సాధ్యమని ఎద్దేవా చేశారు ఏడుకొండలు కాదు ఐదు కొండలని మాట్లాడిన వారు కాల గర్భంలో కలిసిపోయారని , చట్టం నుండి జగన్ తప్పించుకున్న వేంకటేశ్వర స్వామి పంజా నుండి తప్పించుకోలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో చిట్టచివర ఉన్న పాత్రధారులు కాదు సూత్రధారులు బయటికి రావాలని , లడ్డూ కల్తీకి పాల్పడిన వైకాపాకు తగిన శిక్ష తప్పదన్నారు. ల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ ,మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వప్రసాద్ ,డి.సి.సీబీ జిల్లా చైర్మెన్ ఎస్ సూర్యం ,కృష్ణాపురం డి.సి.సి.బి చైర్మెన్ సీమ్మ మాధవి ,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పొందూరు పి. ఎ .సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ ,ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ఏ.ఏం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము , ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాసరావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరా వు,నాలుగు మండలాల ఎంపీటీసీలు , జెడ్పీటీసీలు ,సర్పం చులు ,కూటమి నాయకులు , కార్యకర్తలు ,భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్టీయు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా.

### మేనిఫెస్టో హామీలను నెరవేర్చండి..యస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.క్రిష్ణమూర్తి.

### సిపిఎస్ రద్దుచేసి, పిఆర్ సి ను వెంటనే అమలు చేయాలి.



**కళ్యాణదుర్గం ; జనవరి 30,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్టీయు ధర్నా చేపడుతూ, ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు మేనిఫెస్టోలో భాగంగా హామీల అమలు కోరుతూ కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్,వారి సిబ్బందికి వినతిను సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా యస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.క్రిష్ణమూర్తి మాట్లాడుతూ,11 వ పిఆర్సి గడువు పూర్తయి 30 నెలలు గడిచిపోయిన 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమని వెంటనే పిఆర్సి కమిటీ వేసి 30% ఐఆర్ ప్రకటించాలని.సిపియస్ ను రద్దు అంశంపై వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని.అంశంపై కొన్ని నెలలుగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్న లక్షలాది మంది ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆకాంక్షను తుంగలో తొక్కుతూ,కనీసం సమస్యపై చర్చించే పరిస్థితి కూడా నేడు కరువైంది అని పేర్కొన్నారు.మరియు డీఎస్సీ ఉపాధ్యాయులు,పోలీసులు,ఇతర శాఖల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 అమలుపై గత ఐదు సంవత్సరాలుగా సమాచారం పదే పదే కోరడం తప్పా ఒక్క అడుగు కూడా నేడు ముందుకు వేయలేదని మండిపడ్డారు.కనుక ఇప్పటికీ కూడా ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్సనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఎదురు చూసినప్పటికీ నిరాశే ఎదురవుతుంది అని,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఉన్న ఆందోళనను అసంతృప్తిని తెలియజేయుట కొరకై జనవరి 30న తహశీల్దార్లకు వినతిపత్రాలు సమర్పిస్తూ,వచ్చే నెల ఫిబ్రవరి 10న అన్ని జిల్లాల ఉపాధ్యాయుల సంఘాలు పెద్ద ఎత్తున హాజరై కలెక్టరేట్ వద్ద మహా ధర్నాను చేపడుతున్నాం కావున ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొనవసిందిగా కోరుతున్నామని,మరియు ఫిబ్రవరి 25 తేదిన కూడా చలో విజయవాడ కార్యక్రమాన్ని రాష్టోపాధ్యాయ సంఘం ఎస్టియు నిర్ణయించిందని కావున ఈ సమస్యల సాధన కొరకై చేసే పోరాటంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.పదవి విరమణ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యం కల్పించాలని పెండింగ్ లలో ఉన్న 4 డిఎ లను వెంటనే ప్రకటించాలని,సర్వీస్ ఉపాధ్యాయలకు టెట్ నుండి మినహాయించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె రేవణ్ణ,మండల ప్రధాన కార్యదర్శి కె.తిప్పేస్వామి,ఆర్థిక కార్యదర్శి మంజునాథ,జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణం రాజు,జిల్లా సహాయ ఆర్థిక కార్యదర్శి చన్నరాయప్ప,జిల్లా కౌన్సిలర్స్ శివలింగప్ప,తిప్పే స్వామి,హనుమంతప్ప,జె.క్రిష్ణమూర్తి,మండల ఉపాధ్యాక్షులు మల్లికార్జున,రామాంజనేయులు,మండల సి.పి.యస్ కన్వీనర్ గురుస్వామి, లింగరాజు,హనుమంతు రాయుడు,నాగేష్ బాబు,శివకుమార్, మంజునాథ,వీరేష్,వాణిశ్రీ,రాజేశ్వరి,అరుణ,నాగవేణీ,రోచనా పాణి,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ లో ఘనంగా అన్యువల్ డే మరియు ఫేర్వెల్ డే వేడుకలు

### ముఖ్య అతిథిలుగా ఎంపీడీఓ జాషువా,ఎంఈఓ జయ చంద్రుడు



**రామాపురం జనవరి 30 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామపురం మండలం ఏపీ మోడల్ స్కూల్ నందు స్కూలు అన్యువల్ డే మరియు ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రామాపురం ఎంపీడీవో జాషువా మరియు ఎంఈఓ జయ చంద్రుడు హాజరయ్యి పిల్లల భవిష్యత్తు కొరకు బాగా చదువుకోవాలని అత్యంత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కవాతులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి పిల్లలందరికీ ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఎన్ శ్యామలాదేవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

# అఖిలభారత రెడ్డి సంఘంలో పలువురి నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు . నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి



**బద్వేలు, జనవరి 30 (ప్రజా జ్యోతి న్యూస్) :** అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన దేవి రెడ్డి తులసి రెడ్డినీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా, బద్వేలు మున్సిపాలిటి పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన ఊరు బిండి తిరుపతిరెడ్డి (మహేష్) ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బద్వేలు పట్టణానికి చెందిన నరమల పెంచల్ రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షులుగా, బి. మఠం మండల అధ్యక్షులుగా పూల చెన్నుపల్లె పల్లె గ్రామానికి చెందిన బద్వేలు వెంకటసుబ్బారెడ్డి, అట్లూరు మండల అధ్యక్షులుగా అరవ భాస్కర్ రెడ్డి, బి కోడూరు మండల అధ్యక్షులుగా పెద్దిరెడ్డి రమణారెడ్డినీ శుక్రవారం మధ్యాహ్నం వారి కార్యాలయంలో నియామక పత్రాలు అందజేసి వారిని నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘం లో పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరూ వారి శక్తి మేర కృషి చేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలని అదేవిధంగా మీ యొక్క నాయకత్వంలో రెడ్డి సామాజిక వర్గాన్ని మరింత బలోపేతం చెందుటకు కృషి చేస్తూ ఐకమత్యంగా ఉండే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు అనంతరం పదవులు చేపట్టిన పలువురు మాట్లాడుతూ అఖిలభారత రెడ్డి సంఘం అభివృద్ధికి, బలోపేతానికి మా శాయశక్తుల కృషి చేస్తామని మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారు పల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# "మడకశిరలో నీటి కోసం పోరాటం... ప్రజాస్వామ్యంపై దాడి"

### "ప్రజల తరపున ప్రశ్నిస్తే 'అర్హత లేదు' అంటారా?"

### "బిందెడు నీటి కోసం ప్రజలు... అధికారుల అహంకారం"



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 30: మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. గ్రామాల్లో బిందెడు నీటి కోసం ప్రజలు బిందెలు పట్టుకుని తిరుగుతుండగా, ఈ సమస్యపై అధికార––ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం చెలరేగింది. ప్రజల తరఫున సమస్యను లేవనెత్తిన వై.సీ.పీ. నియోజకవర్గ ఇంచార్జ్ ఈరలక్కప్పపై ప్రస్తుత ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "మీకు ప్రశ్నించే అర్హత లేదు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షం తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్షం వాదన ప్రకారం, ప్రజల సమస్యలపై ప్రశ్నించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. అదే ప్రజాస్వామ్యానికి ప్రాణం.ప్రజల తరపున నిలబడి ప్రశ్నించే ప్రతి నాయకుడికి ఆ హక్కు ఉందని వై.సీ.పీ. నేతలు స్పష్టం చేస్తున్నారు.స్థానికులు మాత్రం త్రాగునీటి సమస్య పరిష్కారం కావాలని కోరుతున్నారు. "మాకు రాజకీయాలు అవసరం లేదు.నీరు కావాలి. ప్రతిరోజూ బిందెలు పట్టుకుని తిరగడం మాకు భారంగా మారింది" అని ఒక గ్రామస్థుడు వ్యాఖ్యానించారు. అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రతిపక్షం కోరుతున్నారు. "ప్రశ్నలను అణచివేయడం కాదు, సమస్యలను పరిష్కరించడమే పాలన" అని వై.సీ.పీ. నేతలు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే, త్రాగునీటి సమస్యపై ప్రజల ఆవేదన, అధికారుల వ్యాఖ్యలు, ప్రతిపక్షం ప్రతిస్పందన --- మూడు వైపులా చర్చ కొనసాగుతోంది.ఈ సమస్యను పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంపై దాడిగా ఇది చరిత్రలో మిగిలిపోతుందని ప్రతిపక్షం హెచ్చరిస్తోంది.

# జాతిపిత సేవలు మరువలేనివి



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి జనవరి 30:** జాతిపిత మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన అనుసరించిన అహింసా సిద్ధాంతం ప్రతి భారతీయుడికి ఆదర్శమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మూలవంక (ఉర్దూ) ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరస్వతి అన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు మహమ్మద్ మునీం ఏర్పాటు చేసిన గాంధీజీ జీవిత చరిత్రను ప్రతిబింబించే 100 చిత్రపటాల ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీతో పాటు ఇతర స్వాతంత్ర్య సమరయోధుల జయంతులు, వర్ధంతులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మహనీయుల సేవలు, ఆశయాలు తెలియజేసే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ చిత్ర ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా సందర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్షాద్, సతీష్, ఖదీరుద్దీన్, నజీర్ భాష, రామకృష్ణంరాజు, షీల, షాహిన్, సాబీరా పర్వీన్, సనోబర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,